THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్య చరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1.

ఆంధ్రపత్రిక

శ్రీనివాసా వారి ఆంధ్ర, సీడెడ్, నైజాం లలో
స్త్రీ సాహసము
విజయవంతముగా ప్రదర్శింపు బడుచున్నది
M.E. PRASAD MATA

Regd. No M, 5745 సరిపుటం 38 సంచిక 132 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO ఆదివారం 12-8-1951 వెల 2 అణాలు. హోల్ 0-2-4

కాంగ్రెస్ అధిష్ఠానవర్గంనుండి వైదొలగడానికి నెహ్రూ నిర్ణయం

కార్యవర్గం, ఎన్నికలసంఘ సభ్యత్వాలకు రాజీనామా

శనివారంనాటి కార్యవర్గ సమావేశంలో కారణాల వివరణ

ముందు కార్యక్రమంపై నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కాంగ్రెస్ అధిష్ఠానవర్గం నుండి తాను వైదొలగ సంకల్పించుకున్నానని, ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ నిన్న కాంగ్రెస్ అధ్యక్షునకు వ్రాశారని రూఢిగా తెలుస్తున్నది. పండిట్ నెహ్రూ నేటి కార్యవర్గ సమావేశానికి హాజరై 40 నిమిషాలు మాత్రమే ఉండి వెళ్ళిపోయినారు.

కాంగ్రెస్ కార్యవర్గంనుండీ, కేంద్ర ఎన్నికల సంఘం నుంచీ తాను రాజీనామా నివ్వదలదడానికిగల కారణాలను పండిట్ నెహ్రూ నేడు కార్యవర్గ సభ్యులకు వివరించినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెస్ అధ్యక్షునికి పండిత నెహ్రూ వ్రాసిన లేఖలోని అంశము లేవో తెలియలేదు. కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులను మార్చాలనే వాంఛను పండిత నెహ్రూ వెలిబుచ్చినట్లు పి. టి. ఐ. కొలంబోనుంచి సమాచారం వచ్చింది. సమయమున వదంతులు వ్యాపించి వుండెనని పాఠకులకు తెలిసివున్నది. పండిత నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్షునికి వ్రాసిన కట్టడపటి లేఖ కొలంబోనుంచి పరిశీలకుల పర్యవసానమే అని నిశ్చయింపబడుతున్నది. కాంగ్రెసునుండియు మంత్రివర్గమునుండియు రఫీఅహమ్మద్ కిద్వాయ్‌గారు రాజీనామా నిచ్చిన తర్వాతే ప్రముఖ కాంగ్రెస్ నాయకులు చేసినవిమర్శలే కాంగ్రెస్ కార్యవర్గము నుండి నెహ్రూగారు రాజీనామా నివ్వగోరుటకు కారణమని అభిజ్ఞవర్గాలవారు తలచుచున్నారు.

కార్యవర్గ సమావేశం

పండిత జవహర్‌లాల్ నెహ్రూ కార్యవర్గానికి రాజీనామా నిస్తాడన్న వార్తవల్ల ఏర్పడిన నిస్తబ్ధతతో కూడిన వాతావరణంలో నేటి ఉదయం కాంగ్రెస్ కార్యవర్గం 8½ గంటలకు ఏ. ఐ. సి. సి. కార్యాలయంలో సమావేశమైంది.

కార్యవర్గసభ్యులతోపాటు ఆహూతులైన పెద్దలలో చాలామందిగూడా

(2-వ పేజీ చూడుడు)

మౌలానా ఆజాద్ రాజీనామా

న్యూఢిల్లీ, ఆగస్టు 11: కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సభ్యత్వానికీ, కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు, కేంద్ర ఎన్నికల సంఘాల సభ్యత్వాలకు రాజీనామా సమర్పించడానికి నిశ్చయించినట్లు మౌలానా అబుల్ కలాం ఆజాద్ నేటి ఉదయం కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టాండన్‌కు తెలియపరిచారు.

కాంగ్రెసు అధ్యక్షునికి పండిత నెహ్రూ వ్రాసిన లేఖలోని అంశము లేవో తెలియలేదు. కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులను మార్చాలనే వాంఛను పండిత నెహ్రూ వెలిబుచ్చినట్లు పి. ఐ. సి. సి. కొలంబోనుంచి సమాచారం వచ్చింది. సమయమున వదంతులు వ్యాపించి వుండెనని పాఠకులకు తెలిసివున్నది. పండిత నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్షునికి వ్రాసిన కట్టడపటి లేఖ కొలంబోనుంచి పరిశీలకుల పర్యవసానమే అని నిశ్చయింపబడుతున్నది. కాంగ్రెసునుండియు మంత్రివర్గమునుండియు రఫీఅహమ్మద్ కిద్వాయ్‌గారు రాజీనామా నిచ్చిన తర్వాతే ప్రముఖ కాంగ్రెస్ నాయకులు చేసినవిమర్శలే కాంగ్రెస్ కార్యవర్గము నుండి నెహ్రూగారు రాజీనామా నివ్వగోరుటకు కారణమని అభిజ్ఞవర్గాలవారు తలచుచున్నారు.

కార్యవర్గ సమావేశం

పండిత జవహర్‌లాల్ నెహ్రూ కార్యవర్గానికి రాజీనామా నిస్తాడన్న వార్తవల్ల ఏర్పడిన నిస్తబ్ధతతో కూడిన వాతావరణంలో నేటి ఉదయం కాంగ్రెస్ కార్యవర్గం 8½ గంటలకు ఏ. ఐ. సి. సి. కార్యాలయంలో సమావేశమైంది.

కార్యవర్గసభ్యులతోపాటు ఆహూతులైన పెద్దలలో చాలామందిగూడా

(2-వ పేజీ చూడుడు)

జపాన్ శాంతిసంధి

కొత్తముసాయిదా తయారు

వివిధదేశాల ఆక్షేపణలకు అనుగుణంగా సవరణలు

వాషింగ్టన్, ఆగస్టు 10: అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధి జాన్ ఫాస్టర్ డల్లస్ జపాన్ శాంతి సంధి విషయంలో ప్రస్తుతం రూపొందించిన కొత్త ముసాయిదా తయారు చేస్తున్నారు. బ్రిటన్ అమెరికాలు కిందటి నెలలో వివిధ దేశాలకు అందచేసిన ముసాయిదాలోని కొన్ని పరతులవల్ల దాదాపు 13 రాజ్యాల వరకు తమ ఆక్షేపణ తెలియ పరచినవి. ఆ దేశాల ఆక్షేపణలకు అనుగుణంగా కొన్ని సవరణలు చేసి, వాటితో సమాధాన పరచే ప్రయత్నంలో కొత్తముసాయిదా తయారు చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమం ఈ వారాంతానికి పూర్తి కావచ్చునని డల్లస్ ఆశిస్తున్నట్లు ఇక్కడి అధికారులు చెబుతున్నారు. ఏదైనా వచ్చేవారం లోగా ఈ కొత్త ముసాయిదాను జపాన్ శాంతిసంధితో సంబంధమున్న వివిధ దేశాలకు పంపడం జరుగదని తెలుస్తున్నది.

ఫ్రెంచి జాతీయ శాసనసభ విమర్శ

పారిస్, ఆగస్టు 10: ఫ్రెంచి జాతీయ శాసనసభ విదేశాంగ వ్యవహారాల సంఘం ఈరోజున జపాన్ శాంతిసంధి ముసాయిదాను తీవ్రంగా విమర్శించినది. ఈ సందర్భంలో గాలిస్టుపార్టీ ప్రతినిధి ప్రవేశపెట్టిన తీర్మానంలో ఇలా ఉన్నది: "పసిఫిక్ ప్రాంతంలో రాజకీయంగానూ, అర్థికంగానూ, బహుళాండ

(2-వ పేజీ చూడుడు)

వెహరాన్‌లో ఉద్రిక్తతతగ్గి ప్రశాంత పరిస్థితులు ఏర్పడుతున్న సూచన

రాజీ సంప్రతింపులు సాఫీగా సాగుతున్నవి: పర్షియా రాజుతో రిచర్డ్ స్టోక్సు సమావేశం

వెహరాన్, ఆగస్టు 10: ఆంగ్లో-పర్షియన్ సంప్రదింపుల ఫలితాలను పర్షియన్ వర్గాలకు తెలియ జేసినందువల్ల అబదాన్‌లోనూ, వెహరాన్‌లోనూ కూడా నేడు పరిస్థితుల తీవ్రత తగ్గిపోయినట్లు పి. టి. ఐ రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నాడు.

పర్షియాలోని బ్రిటిష్ కార్యదర్శి అబదాన్‌లో బ్రిటిష్ ప్రాతినిధ్యతకు ముఖ్య కారకుడుగా బ్రిటిష్ వర్గాల చేత పరిగణింప బడుతున్న వ్యక్తి అయిన హుసేన్ మక్కీ ఇద్దరు సహోద్యోగులతో నేడు ఇక్కడికి రావటం చాల ముఖ్యవిషయంగా బ్రిటిష్‌వర్గాలు పరిగణిస్తున్నారు.

తాను విశ్రాంతికోసం, వైద్యచికిత్స కోసం ఇక్కడికి వచ్చినట్లు మక్కీ చెపుతున్నారు.

మూడు రోజులుగా జరిగిన సంప్రదింపులవల్ల తేలిన ఫలితాలు ఇవి అని పర్షియన్ వర్గాలు అందజేస్తున్నారు.

(1) పరస్పర అభిప్రాయాలను తెలుసుకొనటం. (2) సూయెజ్ ప్రాంతాల్లో బ్రిటిష్ పిబ్బందికీ, పర్షియన్ అధికారులకూ మధ్య హామరస్యాన్ని పెంపొందింపటం. (3) సమగ్ర ఒప్పందం కుదిరే ముందుగా, వీలయినంత త్వరలో సూయెజ్ రవీదులమీద ఒప్పందం కుదుర్చుకోవాలన్న ప్రతిపాదన చేయటం.

ఆంగ్లో ఇరానియన్ కంపెనీకి పరిహారం చెల్లించే విషయమై సూచనలు చేయవలసినదిగా పర్షియన్ ప్రతినిధులు బ్రిటిష్ ప్రతినిధులను కోరినట్లు తెలుస్తున్నది. నేడు జరిగిన సమావేశములో బ్రిటిష్ ప్రతినిధి వర్గాలాయకుడు స్టోక్స్ పర్షియా రాజుతో ఒక గంటసేపు మాట్లాడటమే.

పరిస్థితుల తీవ్రత సడలిపోవటానికి మరొక కారణం వెహరాన్ రేడియోలో ఆంగ్లో ఇరానియన్ కంపెనీని విమర్శిస్తూ చేసే ప్రచారాలు ఆపుదల కావటం. మిగుపు సమీక్ష ఈ అదను చూసుకుని అమెరికన్ ప్రతినిధి హారిమన్ హోవియట్ పరిహద్దుల్లోఉన్న అజర్‌బైజాన్ రాష్ట్రి రాజధాని తాబ్రిజ్ వెళ్లారు.

ఉభయ ప్రతినిధుల సమావేశం రేపు జరుగుతుంది.

గోదావరివరదల్లో భద్రాచలం మునిగిపోయే ప్రమాదం

ఏజెన్సీ ప్రాంతంలో విశేషభాగానికి ముంపు

భద్రాచలం, ఆగస్టు 11: గోదావరినది మహోగ్రతరంగా పొంగి ప్రవహిస్తున్నందున మరి 12 గంటల్లో భద్రాచలం నీట మునిగిపోయే ప్రమాదం ఏర్పడింది. ఇప్పటికే పట్టణశివార్లు, చాకలిపేట మునిగిపోయాయి. వరద ఉద్ధృతం, వెంటనే తగ్గకపోతే యిక 12 గంటల్లో పట్టణం పూర్తిగా మునిగిపోవచ్చు.

మొన్న గురువారంనాటి తెల్లవారుఝామున ఆరంభమైన వరదలు అంతకంతకూ హెచ్చుతున్నాయి. నేటి ప్రదయంకూడా వరద నీటితోపాటు అడవిమాకులు విస్తారంగా కొట్టుకొస్తున్నందువల్ల, వరదదెబ్బ ఇప్పట్లో తీసే ఆశకూడా కన్పించటంలేదు.

దుమ్ముగూడెం ఎగువన పెబ్రిగ్రాఫ్ స్థంభాలు మునిగిపోయి పున్నందున తంతిమార్గాలు స్థభించి పోయాయి. వరదనీరు చుట్టుముట్టిన, ఏజెన్సీ ప్రాంతానికి బయటి ప్రపంచంతో సంబంధం పూర్తిగా తెగిపోయింది. 3 వేల ఎకరాల పునాస పంటతోసహా మొత్తం 5 వేల ఎకరాలపంట నాశనమైంది. ఒక్క ఫెర్రీలాంచిక్కప్ప, మరి ఏ వైపుకు వెళ్ళే లాంచీకూడా పనిచేయటం లేదు. ఈ ఫెర్రీసేవా అతి జాగ్రత్తతో రోజుకు రెండేసార్లు నడుపుతున్నారు. (స్వ. వి.)

మీనవిల్లూరు నుంచి పెమ్మరాజు బాపిరాజుగారిలా తెలుపుతున్నారు: "మరుగునీరు తీసే వారం దిగుగమూడే మళ్లీ యనమదుర్రు కాల్వ వరదలు ప్రారంభమైనాయి. ఇదివరకు వరదల్లో మిగిలిన శేషమేమైన ఉంటే, యీ వరదలలో పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయింది. మీనవిల్లూరుకు అతి సమీపమైన రామచంద్రపురం కూడ ఇరువైపుల మధ్య పెద్ద గండి పడి తీవ్ర నష్టం కల్గించింది. మూడు జాలరు వందల యిండ్లు పోయి ప్రజలు నిరాశ్రయులైనారు. జీవితగల జాయకులు, ప్రభుత్వోద్యోగులు యీ ప్రాంతంలో పర్యటించి దుస్థితి తెలుసుకోవాలని నువని.

పశ్చిమ గోదావరిజిల్లా రైతులకు విజ్ఞప్తి

పోలవరం నుంచి కలిదిండి సుబ్బరాజుగారు పశ్చిమ గోదావరి జిల్లా రైతులకు ఈ దేశంలో ఒక విజ్ఞప్తి చేస్తూ, జిల్లాలో యిటీవల కర్రాలవల్ల వరదలవల్ల ఎంతనష్టమైనదీ అతిశయోక్తి లేకుండా వివరాలను తయారుచేసి ప్రభుత్వానికి నివేదించుటకు తక్షణం ఒకకమిటీ యేర్పడాలని, యీ కమిటీలో అనుభవజ్ఞులైన రైతులు, రిటైర్డ్ సూపరింటెండెంటు ఇంజనీరు, రిటైర్డు రెవిన్యూబోర్డు సభ్యులు ఉండెడిలా మంచిదని సూచించారు. ఈ కమిటీ ఆయా ప్రాంతాలలో పర్యటించి, ఈ కష్టాలకుగల కారణాలను జాతీ నివారణోపాయాలను వివరిస్తూ, ఖరీదు మేరు, ఎర్రకాల్వ, తమ్మిలేరు మొదలగు వాటికి రిజర్వాయర్లు లేక ఆనకట్టలు కట్టవలసిన అవసరాన్ని ప్రభుత్వానికి నివేదించ వలసిందని సుబ్బరాజుగారు కోరుతున్నారు.

భీమవరం నుంచి వంతులూరి జానారాయణ రాజుగారు, పశ్చిమగోదావరి జిల్లాలో వరదలవల్ల కలిగిన నష్టాలు విపరీతంగా ఉన్నదని తెలుపుతూ, యేటేటా యీ ప్రమాదం కాపుకాసి అరికట్టుటకు కాల్వలనుగాని, యుద్ధ కాల్వలనుంచా వచ్చేవరదలు దెల్లాలో పడకుండా ధవళేశ్వరము ఆనకట్ట దిగువకు తీసుకునిపోయి అక్కడి గోదావరిలో కలిసేట్లు చేయాలని సూచిస్తున్నారు.

ఇండియా గవర్నమెంటు

1958 సం॥ పు 3½% ఋణము రు 50 కోట్లకు (దాదాపు) పరిమితము చేయబడినది

1951 ఆగస్టు 20 వ తేదీ ప్రారంభమై 1951 ఆగస్టు 22 వ తేదిగాని, తెలుపకుండనే అంతకు ముందుగాగాని ముగింపబడును

జారీచేయు ధర రు 100/- లకు రు 100/- (పారివల్)
వందాలు వగదుగాగాని 1951 54 సం॥ పు 3% ఋణపత్రములుగాగాని తీసుకొనబడును
మార్పుకు దాఖలు చేసిన 1951-54 సం॥ పు 3% ఋణ పత్రములు
వందాత్రింద ప్రతి రు 100/- లకు
రు 100/- (పారివల్) అంగీకరింపబడును

దరఖాస్తులు బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు లందలి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆఫీసులలోను ఇండియాలో ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలలోను తీసుకొనబడును

పూర్తి వివరములకు పైన తెలిపిన యే ఆఫీసులకైనను, బ్రాంచీలకైనను, ట్రెజరీలకైనను వ్రాసి తెలిసికొనవచ్చును

ట్రక్కులు, బస్సుల యజమానులు
దయచేసి గమనించండి
మీ టైరులు రీకండిషనింగ్, మరమ్మతు గురించిన ఏ విషయమైనను మాకు తెలుపవచ్చును అరిగిపోయిన మా టైర్లు బాగ పనిచేయునట్లు మీతో చర్చించి సహాయముచేయుటకు, మీ కెట్టి బాధ్యతి లేకుండ, మేము మా నిపుణుని పంపించెదము
సంతృప్తికరమైన సర్వీసుకు
ట్రేడ్ మార్కు
వివరములకు:
కాలికట్ టైర్ రీట్రెడింగ్ కంపెనీ,
కాలికట్ — మలబార్.

ఉత్తరప్రదేశ్ చక్కెర వ్యాపారులకు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిత్వం

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆరోపణ: కోశాధికారి ఖండన

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ఎన్నికలలో పంచదార మిల్లుల యజమానులు నిలిచే విషయమై యు. పి. ఆహార మంత్రి శ్రీ సి. బి. గుప్తా, యు. పి. కాంగ్రెసు కమిటీ కోశాధికారి, యు. పి. పంచదార మిల్లుల యజమానుల మధ్య చేసుకొన్న ఏర్పాట్లను గూర్చి చర్చించాలని పండిత హృదయనాథ కుంజ్రూ నేడు పార్లమెంటులో ఒక విరామ తీర్మానాన్ని ప్రతిపాదించగా అప్పుడు స్పీకరు స్థానంలో వున్న డిప్యూటీ స్పీకరు దానిని త్రోసివేశారు.

ఈ విషయాన్ని గూర్చి శ్రీ రామ్ సుభాగ్ సింగ్ వేసిన ప్రశ్నకు తాను ఆమోదించి వున్నానని, అందువల్ల ఇక ఇప్పుడు ఈ విరామ తీర్మానం అవసరమని, అదీకాక, ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయము కనుక ఢిల్లీలోగూర్చి పార్లమెంటులో చర్చించడం అంత సబబు కాదే మోనని డిప్యూటీ స్పీకరు రూలింగు ఇస్తూ అన్నారు.

కుంజ్రూ: ఇది ఎన్నికలకు సంబంధించిన విషయం. అది మన అజ్ఞాయిత్రీలో వున్నాయి. ఎన్నికలకు సంబంధించి పంచదార మిల్లుల యజమానులు బాధ్యత పార్లమెంటు మీద వుంది. అంతదూరమల్ల దీనిని గూర్చి ఇప్పుడు చర్చించవచ్చునని నేను భావిస్తున్నాను.

డిప్యూటీ స్పీకరు: నేను విచారిస్తున్నాను. దీనిలో ఇంతకన్నా ప్రశ్నోత్తరాలు మైన సమస్యలు వున్నాయి. అయినా, మీరు ఎత్తిన విషయాన్ని చర్చించడానికి ఇది తగిన ప్రదేశం కాదనే నా అభిప్రాయం.

కృష్ణానీ ప్రసంగం

ఇదే విషయాన్ని గూర్చి ప్రస్తావిస్తూ ఆచార్య కృష్ణానీ నేడు పార్లమెంటులో రాష్ట్రపతి ఉపన్యాసంమీద జరిగిన చర్చలో మాట్లాడుతూ తెచ్చారు. యు. పి. లో కొందరి మంత్రులకు, పంచదార పారిశ్రామికులకు మధ్యజరిగిన సమావేశాన్ని గూర్చి పేర్కొని, అయన ఒక వ్యాపారసంస్థతో సంబంధంవున్న ఒక వ్యక్తి వ్రాసిన పత్రాలలోనుండి ఇందుకు సంబంధంవున్న కొన్ని వాక్యాలనుఉదృతపరచి చదివి పార్లమెంటుకు వినిపించారు. యు. పి. మంత్రి శ్రీ సి. బి. గుప్తా పంచదార పారిశ్రామికులతో మాట్లాడుతూ, స్థానికంగా ప్రజాదరణము, సచ్ఛీలము గల్గివున్న పారిశ్రామికులను ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా నిల్పుటమగూర్చి ఆలోచించడం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు, ఈ సర్క్యులరులో అవ్యక్తి వ్రాశాడు. ఇక ప్రభుత్వం పంచదారమీద 100, 150, పరసెంటు లాభాన్ని ఎందుకు తీసుకొనిస్తున్నదో ఇందువల్ల సభ్యులకు వ్యక్తం కావడంలేదా అని ఆచార్య కృపలానీ అడిగారు.

శ్రీ సి. బి. గుప్తా ఖండన

లక్నోలో పత్రికా విలేఖరులతో తన్నుకలుసుకొని, ఈ విషయమై ప్రశ్నించగా శ్రీ సి. బి. గుప్తా తనకు, యిట్టి యేర్పాట్లలో ఏమీ సంబంధంలేదు. నేను అట్టిఒప్పందాలేమీ చేసుకోలేదు. హామీలేమీ ఇవ్వలేదుఅన్నారు. ఈ ఆరోపణను ఖండిస్తూ, పండిత పంజ్రూవంటివ్యక్తి, ఇట్టి ఆరోపణ చేయడమే తనమనస్సుకు మహాకష్టాన్ని కల్గిస్తున్నదని విశదంచేశారు.

ఎన్నికలయొక్క పవిత్రతాన్ని నిలపడానికి వారికి ఎంతశాపత్రయంగా ఉందో, వారు గూడా అంతే శాపత్రయం ఉంది. అయితే, కొంత మంది మనుష్యులకు ఇతరులను అప్రతిష్ఠపాలు చేయాలని యథార్థాలను వక్రంగా చూపెడుతూ వుంటారు. కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించే అధికారం వారిదికాదు. కేంద్రపార్లమెంటరీ బోర్డువారిది. ఇది అందరికీ తెలిసిన విషయమే అని అయన అన్నారు.

అమెరికా నౌకాదళ సేనాని రాక

వాషింగ్టన్, ఆగస్టు 10: అమెరికా మధ్యప్రాచ్య నౌకాదళ సేనాని రియర్ అడ్మిరల్ హారీడ్ కాల్డ్ కరాచీ బొంబాయిలు సందర్శించనున్నట్లు ప్రకటించబడింది.

కరాచీకి అయనఆగస్టు 16వ వస్తాడు. 21వ తేదీవరకు కరాచీలోవుండి 23వ బొంబాయి చేరుకుంటారు. బొంబాయిలో అయన 28 వ తేదీ వరకు ఉంటాడు.

పార్లమెంటు సభ్యుడు ముద్గల్ నడవడి అనుచితం: విచారణ కమిటీ నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 11: బొంబాయి రాష్ట్రంనుంచి పార్లమెంటుకు ఎన్నికయిన హెచ్. జి. ముద్గల్ గారు బొంబాయి బులియన్ ఎక్స్ఛేంజిలో జరిపిన లావాదేవీలను పరిశీలించటానికి పార్లమెంటు నియమించిన ప్రత్యేక కమిటీ నివేదిక నేడు పార్లమెంటుకు సమర్పించబడినది. అయన ప్రవర్తన పార్లమెంటుగౌరవానికీ, సభ్యులు ప్రదర్శించవలసిన కట్టుబాటుకూ విరుద్ధంగా ఉన్నట్లు ఆ నివేదిక సూచించినది.

ప్రొ॥ కె. టి. షా ఈ నివేదికను సమర్పించారు.

బొంబాయి బులియన్ ఎక్స్ఛేంజి దగ్గర 30 వేల రూపాయలను తీసుకొని, పార్లమెంటులో ఆ సంస్థను సమర్థిస్తూ ప్రచారం చేయటానికి ముద్గల్ అంగీకరించారనీ, ఆ పని కొరకు యీ రూపాయలను అయన తీసుకొన్నారనీ, ఆరోపించ బడినది. బులియన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎసోసియేషన్ సమావేశం ఒక జాబితాలో మాట్లాడుతూ 'ఈ వ్యవహారం'లో ముద్గల్ గారు పని చేస్తున్నారనీ, మంత్రులతోను, పార్లమెంటు సభ్యులతోను తనకు ఇంటర్వ్యూలను ఏర్పాటు చేస్తున్నారనీ వెల్లడించినట్లు కూడా చెప్పబడినది.

పరిశీలన జరిపిన మీదట కమిటీ క్లుప్తంగా అభిప్రాయాలకు వచ్చినది.

"1951 మార్చి 9 వ తేదీకి తరువాత 'హెచ్. జి. ముద్గల్ పబ్లిక్ వర్క్స్'

(2 వ పేజీ చూడుడు)

పాకిస్థాన్ పైఆర్థికఆంక్షలుప్రయోగించాలని డా. ముఖర్జీ సూచన

అధ్యక్షుని ప్రసంగంపై పార్లమెంటు చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 10: పాకిస్తాన్ ఇండియా మీద జీహాద్ ప్రచారాన్ని చేస్తున్నదికాబట్టి, దానిమీద ఆర్థికమైన ఆంక్షలను విధించడం మంచిదని డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ నేడు పార్లమెంటులో రాష్ట్రపతి ఉపన్యాసంమీద జరిగిన చర్చలో ఉద్ఘాటించారు.

శ్రీ డా॥ ముఖర్జీతోపాటు శ్రీరంగా గూడా దేశం దురాక్రమణను ఎదుర్కొనవలసిన స్థితేవస్తే ప్రజలంతా ఒక్కటిగా నెహ్రూ ప్రభుత్వానికి అండగా నిలవగలరని, ఇందులో పార్టీ విభేదాలు అంటూ వుండవని స్పష్టంగా ప్రకటించారు.

కాశ్మీర్‌మీద పాకిస్తాన్ దండయాత్రకు దిగితే, అది ఇండియామీద యుద్ధానికి దిగినట్లే భావించబడుతుందని నెహ్రూ విస్పష్టం చేయడం చాలా ఉచితంగా వున్నదని డా॥ ముఖర్జీ అన్నారు. కాశ్మీర్‌పట్ల చూపుతున్నటువంటి ఉత్సాహంతో శీఘ్రాన్ని బెంగాలు కౌండికీకుల వ్యవహారాన్ని గూడా పరిష్కరించడానికి ప్రధాని పూనుకోవలసిన అవసరం వున్నదని అయన హెచ్చరించారు

బకరఅలీమీర్జా (హైదరాబాదు) మాట్లాడుతూ, విదేశీ పత్రికల వారికి ఇండియా ముస్లింల స్థితిగతులను గూర్చి అనవసరమైన ఆందోళన ఎందుకు పడుతున్నదో, అర్థం చేసుకుంటామన్నా అర్థం కావడంలేదు వున్నదన్నారు. ఇండియాలో ముస్లింలు పెద్దఉద్యోగాలలో వున్నారు. పాకిస్తాన్‌లో ఒక్క హిందూగాని, ఒక్క సిక్కుగాని, ఒక్క క్రైస్తవుడుగాని, ఒకపార్సీగాని, ముఖ్యమైన ఉద్యోగాలలో ఎక్కడన్నా వున్నారేమో ఈ పత్రికలవారు తెలుసుకోవలెనని సూచించినట్లు అయన కోరారు.

ప్రభుత్వం హిందూకోడు బిల్లును పూర్తిగా ఉపసంహరించవన్నా ఉపసంహరించుకోవాలి; లేదా వివాదగ్రస్తములు వానివిషయాలను ఇప్పుడు అంగీకరించి ఎన్నికలు అయినతర్వాత కొత్త అంశాలనుగూర్చిన విచారణకు దిగాలి. అని శ్రీ సేఠ్ గోవిందదాస్ కోరారు. కాని శ్రీమతి రేణుకాశాత్ హిందూకోడు బిల్లును ఈ పార్లమెంటులోనే ఆమోదింపబడుటమంచిదని వాదించారు.

శ్రీ నిధ్వా కంట్రోళ్లను క్రమంగా తగ్గించడం యోగ్యమని సూచించారు. ఆచార్య కృపలానీ ఎన్నికలు పవ్యంగా జరిగేటట్లు మారాలని కోరుతూ, కొన్ని రాష్ట్రాలలో ఈ విషయంలో జరుగుతున్న, కన్పిస్తున్న అక్రమాలను తీవ్రంగా ఖండించారు.

రేపుగూడా రాష్ట్రపతి ఉపన్యాసంపై

(2-వ పేజీ చూడుడు)

ఇండియాకు కొత్త అమెరికన్ రాయబారి?

వాషింగ్టన్, ఆగస్టు 10: కనుక్టికట్ రాష్ట్ర గవర్నరుగా పని చేసిన చెస్టర్ బౌల్స్‌ను ఇండియాలో అమెరికన్ రాయబారిగా నియమించాలని ప్రెసిడెంట్ ట్రూమన్ ఆలోచిస్తున్నట్లు అభిజ్ఞవర్గాలు తెలియజేస్తున్నారు. అయితే బౌల్స్ అప్పుడే ఉద్యోగానికి అంగీకరించిన్నన్న వార్తలను అధికారవర్గాలు ఖండిస్తున్నారు.

ఆంధ్రదేశమంతట అతి త్వరలో విడుదల
రెహనా నజీర్‌ఖాన్ నిగార్
సంగీతం రామచంద్ర
పాటలు సంతోషి
RENANA NASIR KHAN
SAUDAAGAR
SONGS: SANTOSHI MUSIC: C.RAMACHANDRA
సౌదాగర్
పూర్ణారిలీజు

గంటల పంచాంగం

ఖర సం॥ శ్రావణము॥ దక్షిణ
1951 సం॥ ఆగస్టు 12 ఆదివారం
అ॥ వర్షము రా 12-6 అనూ ప 6-29
వర్జ్యం ప 1-59 ఉ 8-7 వ.
శు॥ ఏకాదశి ఆగస్టు 13 సోమవారం
పూ॥ ఏకాదశి రా 9-8 శ్వే ఉ 6-34
మూ॥ 34-20 వర్జ్యం ప 2-49 ఉ 8-17 వ.

ఆంధ్రపత్రిక

ఒక్క లేయని యొప్పరింతల పరువు,
యత్ప్రియము తన మనంబున కగు ఆ
కొడంతకు నవినేయమనియె పరాభవము
కడకు దక్కుటకటకటా కెంపు. (మహాభారతము)

ఖర సం॥ శ్రావణము॥ దక్షిణ
ఆదివారం

నెహ్రూ సంకల్పం

"ఇప్పటికి ముప్పయి సంవత్సరాలుగా నేను కాంగ్రెస్‌లో ఉంటున్నాను. ప్రపంచంతో సంబంధం వదులుకొని, ఏ హిమాలయపర్వతాలకో పోయి ముక్కు మూసుకుకూర్చుందామనే ఆలోచన నాకు లేదు. జీవితాంతంవరకూ యథాశక్తి కాంగ్రెస్‌కు, దేశానికి సేవ చేస్తూనే ఉంటాను." అని ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ గురువారం ప్రకటించారు. కాని తెల్లవారేసరికి వారా నిర్ణయాన్ని మార్చుకున్నట్లు కన్పిస్తుంది. కాంగ్రెస్ కార్యవర్గంనుంచీ, కేంద్ర ఎన్నికల సంఘంనుంచీ వైదొలగదలచినట్లు కాంగ్రెస్ అధ్యక్షునికి తెలియజేశారు. ప్రధాన మంత్రిగాను, కాంగ్రెస్ ప్రాథమిక సభ్యుడుగాను మాత్రం ఉంటారు. కాంగ్రెస్‌ను వదలి పోయినవారందరూ కాంగ్రెస్‌ను బలహీనపరచారని పండిట్ నెహ్రూ గురువారంనాడు ఢిల్లీ సమీపంలో జరిగిన సభలో ఉపన్యసిస్తూ విమర్శించారు. కాని తాము అధిష్ఠానవర్గంనుండి వైదొలగడంవల్ల కాంగ్రెస్ ఇంకా బలహీనమౌతుందనివీరు గ్రహించలేదు!

కాంగ్రెస్‌ను సంస్కరించడానికీ, కాంగ్రెస్ వాదుల మధ్య ఐక్యత సాధించడానికీ తాను తీవ్ర చర్య తీసుకుంటున్నట్లు పండిట్ నెహ్రూ తన చర్యపై రాగల వివర్శలకు సమాధానముచెప్ప వచ్చును. అట్టి సమాధానము సహేతుకముగ కన్పించదు. ఇప్పటివరకు పండిట్ నెహ్రూ రాజీనామా సంకల్పమునకు ముఖ్య కారణాలు ఏవో చెప్పలేదు. కారణాలు ఏవైనప్పటికీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ఎన్నికలకు సన్నద్ధం కావలసి ఉన్న ఈ సమయంలో వారు ఈ నిర్ణయానికి రావడం అత్యంత శోచనీయం. పండిట్ నెహ్రూ తీసుకున్న చర్య వారికి గౌరవప్రదం కాదు. దేశానికి ప్రమాదకరం.

అఖిలభారత కాంగ్రెస్ సంఘం, అధ్యక్ష స్థానంలో ఎవరు వున్నప్పటికీ ప్రధానమంత్రిగా పండిట్ నెహ్రూ అనుసరిస్తున్న విధానాలను, వారు చేస్తూ వచ్చిన ప్రతిపాదనలను అక్షరాలా ఆమోదిస్తూనే ఉంది. 'మాకు కాంగ్రెస్‌తో నిమిత్తంలేదు'ని వెళ్ళిపోయిన వారి వెంటబడి, వారిని తిరిగి కాంగ్రెస్‌లో చేర్చడానికి వీలుగా ఒక తీర్మానం చేయవలసిందిగా పండిట్ నెహ్రూ కోరితే, తనకు గౌరవభంగమని కూడా అనుకోక అఖిల భారత కాంగ్రెస్ సంఘం బెంగుళూరులో సమావేశమైనప్పుడు పండిట్ నెహ్రూ ఈ నిర్ణయానికి రావడంవల్ల వీరి వాదం కొంత దుర్బలమైంది.

ఈ రెండు పదవులూ రాజీనామా ఇచ్చినప్పటికీ కాంగ్రెస్‌పై తనకుగల భక్తి విశ్వాసాలు ఎంత మాత్రంతగ్గవని పండిట్ నెహ్రూ ఇచ్చిన హామీ నిరర్థకం. ప్రధానమంత్రి నెహ్రూ సహకారాన్ని పొందాలని కార్యవర్గం సాధించదగల్గింది ఏమీ ఉండిఉండదు. కాంగ్రెస్‌లో ఉండ కలిగినప్పుడు ఆ సంస్థలోని పదవులలో మాత్రం వీరు ఎందుకు ఉండలేక పోతున్నారు? పండిట్ నెహ్రూ తన నిర్ణయాన్ని మార్చుకోవాలి. పండిట్ నెహ్రూ అలా చేయడానికి అనుకూలమైన పరిస్థితులను కల్పించవలసిన బాధ్యత కాంగ్రెస్‌అధ్యక్షునిమీదకూడా ఉంది

ఇప్పటి కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం తనతో సహకరించక తనకు ప్రతిబంధకాలను కల్పిస్తున్నదని ఆయన భావిస్తే ఆ విషయం స్పష్టంచేసి అధిష్ఠాన వర్గ పునర్నిర్మాణానికి ప్రయత్నించాలి. లేదా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం జరిపి ఈ విషయాలన్నిట్నీ అమూలాగ్రంగా చర్చించి అవసరమైన మార్పులకు కాంగ్రెస్ ప్రతినిధుల ఆమోదాన్ని పొందడం అందరికీ సరియైన మార్గం. ఏమైనా ఇది నిర్ణయం కాదనే ఆశిస్తున్నాం.

విదేశాలలో సైనిక కేంద్రాల నిర్మాణం

అమెరికా ప్రతినిధులసభలో ప్రతిపాదన

వాషింగ్టన్, ఆగస్టు 10: విమాన సైన్య కేంద్రాల నిర్మాణానికిగాను 576,80,00,000 డాలర్లు గ్రాంటు చేయవలసిన అవసరం ఉన్నదని అమెరికా ప్రతినిధులసభ సాయుధ బలాల సంఘాధ్యక్షుడు ఎర్ల్ బిన్స్ ఈ రోజున ప్రతినిధులసభలో చెప్పారు. రష్యాకు అటంకాంబులు, వాటిని అమెరికాపై పడవేయడానికి అవసరమైన విమానాలున్న కారణంచేత అట్టి కేంద్రాలు నిర్మించాలని ఆయన చెప్పారు.

పోవెరెట్ యూనియన్ తనశాంతి కాంక్షను క్రియారూపంగా నిలిబుచ్చే టంతవరకు, అయిదు అగ్రరాజ్యాలు శాంతిసంధి జరుపుకోవాలంటూ రష్యా చేసిన ప్రతిపాదనను పరిశీలించడానికి వీలులేదని జనరల్ బ్రాడ్లీ ఈ రోజున చెప్పారు.

సెనేట్ విదేశాంగ వ్యవహారాల సంఘం రహస్య సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా చెప్పినట్లు సెనేటర్ టామ్‌కోనల్లీ ప్రకటించారు. అంతేకాక విదేశాలకు సైనిక సహాయం చేయడానికి 630 కోట్ల డాలర్లు పరిశీలనకు కూడా జనరల్ బ్రాడ్లీ చెప్పారట.

అమెరికా ప్రతినిధులసభ విదేశాంగ వ్యవహారాలసంఘం ఈ రోజున విదేశ సహాయ కార్యక్రమానికి 784,87,50,000 డాలర్లు గ్రాంటు చేయడానికి 1954 మే 30 వ తేదిని విదేశసహాయ కార్యక్రమాన్ని అంతం చేయడానికి కూడా ఆ సంఘం నిర్ణయించినది.

ఆ సంఘం గ్రాంటుచేసిన మొత్తాన్ని ఈ క్రింద సూచించిన విధంగా కేటాయించడి మైనది:-

ఆసియా, పసిఫిక్ ప్రాంతాలు-77, 87,50,000 డాలర్లు, యూరపు-686, 80,00,000 డాలర్లు, సమీప ప్రాచ్యము, ఆఫ్రికాలు-59 కోట్ల డాలర్లు, లాటిన్ అమెరికా- 6,20,00,000 డాలర్లు రకుగా సాధారణ్యోత్పత్తికి వలసిన ముడి పదార్థాల ఉత్పత్తికికూడా 5,50,00,000 డాలర్లు కేటాయించడమైనది.

భారతప్రభుత్వం రు 50 కోట్ల ఋణం

3% వడ్డీతో జారీచేస్తూ ప్రకటన

బొంబాయి, ఆగస్టు 11: భారత ప్రభుత్వం నేడు 50 కోట్ల రూపాయలకు ఒక ప్రభుత్వఋణాన్ని జారీచేసినది. 3% వడ్డీతో 1958 ఆగస్టు 16 నాటికి చెల్లింపబడుతుంది. ఋణ పత్రాలు ఆగస్టు 20 తేదీనుంచీ, పూర్తి విలువకు జారీచేయటం ప్రారంభమై 22 తో ముగిసిపోతుంది. 1951-54 సం॥ 3% ఋణపత్రాలు కూడా అంగీకరించబడతాయి.

పాకిస్థాన్‌లో యుద్ధ ప్రచారం

బ్రిటిష్ సహాయంతో భారతదేశాన్ని ఆక్రమిస్తామని ప్రగల్భాలు

కలకత్తా, ఆగస్టు 11: పాకిస్థాన్ యుద్ధోన్మాదం ఏస్థాయిలో వుంటో, దాని విషయమైన ప్రచారం ఏధోరణిలో సాగుతోందో తెలుసుకోడానికి అస్సాం తూర్పు సెంగాలు సరిహద్దుల్లో పాకిస్థాన్ పంచి పెడుతున్న కరపత్రాలను పరికిస్తే వ్యక్తమైపోతుంది.

ఈ కరపత్రాలు బెంగాలీ భాషలో వున్నాయి. పాకిస్థానకు ప్రమాదం అన్న మకుటంతో ఇవి అచ్చువేయబడినాయి. మనం ఇండియామీద దాడి చేయాలి. హిందువులను ఓడించాలి. ముస్లింలకు ముక్తికల్గించాలి. నిద్రమేలుకోండి. రక్తం అర్పించడానికి సిద్ధం కండి. ప్రఖ్యాతులైన ఇద్దరుసేనానులు మన ఈ యుద్ధాన్ని నడిపిస్తారు. ఈ ధోరణి ఈ కరపత్రంలోఅంతా పడిచింది.

యుద్ధంచేసే విషయంలో పాకిస్థాన్ శాంతుత్తు ఎంతటికో ఈ కరపత్రంలో వివరించబడింది. అతి సూక్ష్మములైన ఆయుధాలతో మన సైన్యాలు సన్నద్ధీకృతాలు అయివున్నాయి. అన్నిరంగాల్లోను ఒకేసారి దూసుకొని మన విమానములు యుద్ధం అన్ని దళాల్లోనూ మనిచేయడానికి సిద్ధంగా వుంది. ఇండియా అంతటిలోను మన చారులు 500 మందిదాకా పనిచేస్తున్నారు. వాళ్లు మంచి సిద్ధహస్తులు.

ఇండియాను మనం జయించేస్తాం, 7 రోజుల్లో భారతదేశాన్ని మింగేస్తాం. ఇది మనకు చాలా అల్పమైన కార్యం. అస్సాము, పశ్చిమ బెంగాలు, మన పాదాక్రాంతం కావడానికి 24 గంటలు గూడా పట్టదు. యుద్ధం ఏతుణంలో సైనికులు ప్రారంభం అవుతుంది. అల్లా సంగతిసరే, బ్రిటన్ గూడా మనకు అండగావుంది.

జర్మనీ ఎంతదేశం, దాన్ని మాచి ప్రపంచం గడగడలాడిపోయింది. ఇండియా బలహీనమైంది. దానిమాటకేం, అఖిల ఆసియాను మనం గడగడలాడించి వేస్తాం.

పాకిస్థానీల దాడులు

గత ఆరుమాసాల్లో జరిగినట్లు కేస్కార్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 10: గడచిన 6 నెలలలో అమృత్‌సర్ ఫిరోజ్‌పూర్ సరిహద్దున పాకిస్థానీయులు 8 పర్యాయాలు దాడులు చేసినట్లు విదేశాంగ శాఖ సహాయమంత్రి డా॥ కేస్కార్ పార్లమెంటులో ఈ వేళ ప్రకటించారు. గ్యానీ గుర్ముఖ్ సింగ్ ముసాఫర్‌గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేస్కార్‌గారు ఈ క్రింది వివరాలు వెల్లడించారు:—

ఈ దాడుల్లో పశువులను మనుష్యులను ఎత్తుకుపోవడం జరిగింది; ఈ అపహరించుకొనిపోబడినవారిని అందర్నీ పశువులిని సహితం భారతీయ అధికారులు మళ్లీ విడిపించి తీసుకు వచ్చారు. ఒకపర్యాయం పాకిస్థానీయులు సరిహద్దువున్న ఒక గ్రామంపై దాడిచేయగా అక్కడి గ్రామరక్షదళంవారు ప్రతిఘటించి వారిని తరిమివేశారు. మరొకపర్యాయం పాకిస్థానీయులు వివాదగ్రస్తమై వున్న ఒక సరిహద్దు ప్రాంతంమీద దురాక్రమణకు దిగారు; ఈ విషయమై ఉభయ ప్రభుత్వాలకు ఉత్తరప్రత్యుత్తరాలు నడుస్తున్నాయి."

"ఇండియా పాకిస్థాన్లు ఒడంబడికను ఉభయత్రా ఎన్ని పర్యాయాలు వ్యతిక్రమించడం జరిగిందో, ఆ వ్యతిక్రమణలకు హేతువులేమిటో విశదీకరించి దాని తూర్పు బెంగాలు అస్సాం ప్రభుత్వాలు కొంతకాలం కిందట కమీషన్లను నియమించారు; ఈ కమీషన్లు చేసిన సిఫారుసులను ఉభయ ప్రభుత్వాలు పరిశీలిస్తున్నాయి; ఈ విషయంలో ఆ ప్రభుత్వాలు తక్షణమే జరిపవలసిన ప్రయత్నాలన్నీ జరిపాయి. కమీషన్ల నివేదికలను సమగ్రంగా ప్రచురించడం ప్రజాక్షేమం దృష్ట్యా శ్రేయస్కరం కాదని అల్ప సంఖ్యాకవర్గాల మంత్రులు నిశ్చయించారు. అందుచేత ఈ నివేదికలను సంగ్రహంగా అవసరమైనంత మటుకే ప్రచురించడం అవుతుంది; ఇది అనతి కాలంలోనే ఉభయత్ర ఒకేమాటుగా ప్రకటించబడుతాయి."

లియాకతలీ ప్రత్యుత్తరం

కరాచీ, ఆగస్టు 10: ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ వ్రాసిన లేఖ కరాచీకి చేరిందనిన్నీ దీనికి జవాబుగా లియాకతలీఖాన్ పండిట్ నెహ్రూకు మరో సందేశం పంపవచ్చునని విషయజ్ఞులు భావిస్తున్నట్లున్నూ, పి. టి. ఐ. పేర్కొంటింది. లియాకతలీఖాన్ తన రాయబారియే లేఖతో పండిట్ నెహ్రూకు అయనకు జరుగుతున్న ఉత్తరప్రత్యుత్తరాల కాండ తుదముట్ట గలదని అంతా అనుకుంటున్నారు.

ఇండియా లేఖ

కరాచీ, ఆగస్టు 10: బ్రహ్మపుత్ర లోని రెండు దీవులనుండి సైన్యాలను ఉపసంహరించవలసిందని కోరుతూ భారత ప్రభుత్వం వ్రాసిన లేఖ పాకిస్థాన్ ప్రభుత్వానికి అందింది. ఈ లేఖను పాకిస్థాన్ ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

నెహ్రూ రాజీనామా

(1 వ పేజీ తరువాయి)

యీ సమావేశానికి పోవలసి వారు. మూలాజా అబుల్ కలాం ఆజాద్, శ్రీ సి. రాజగోపాలాచారి, పండిత గోవింద వల్లభపంత్, శ్రీ జగ్జీవన్‌రాం, శ్రీ లక్ష్మీ నారాయణ్ సుధాంశు, శ్రీ శధినాథ్ శర్మ, శ్రీ కళా వెంకటరావు, శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ మోహన్‌లాల్ గౌతం ప్రభృతులైన కార్యవర్గ సభ్యులతో పాటు ఆహూతులు డా॥ పట్టాభి, శ్రీ శంకరరావుదేవ్, శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌గార్లుగూడా యీ చర్చల్లో పాల్గొన్నారు.

పండిత నెహ్రూ సరిగ్గా 8½ గంటలకు కార్యవర్గ సమావేశానికి వచ్చి, ఒక గంటసేపు వుండి వెళ్లిపోయారు. తాను కాంగ్రెస్ కార్యవర్గానికి, కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు ఎందుకు రాజీనామా ఇస్తున్నదీ ఆయన ఈ సందర్భంలో వివరించినట్లున్నూ, అసలు ఇందు నిమిత్తంగానే ఆయన సమావేశానికి వచ్చినట్లున్నూ తెలుస్తున్నది. అయితే ఆయన కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇయ్యరు. కాంగ్రెసులో ఆయనకు వుండుకున్న విశ్వాసంలో మార్పేమీ లేదు. కాని కార్యవర్గం వ్యవహరిస్తున్న పద్ధతి ఆయనకు రుచించడం లేదు. అదీకాక కాంగ్రెసు బర్కత్తా తీర్మానాన్ని అనులు జరిపేందుకు తీవ్రవిధానాలను కార్యవర్గం అనుసరించవలసిపోతున్నది. అని ఆయన భావిస్తున్నారు. ఈ అన్ని కారణాలవల్ల తాను కార్యవర్గ సభ్యత్వానికి రాజీనామా ఇస్తున్నట్లు ఆయన ఈ సందర్భంలో స్పష్టం చేసినట్లు తెలుస్తున్నది.

నెహ్రూ వెళ్ళిపోయిన అనంతరం కార్యవర్గం, నెహ్రూ రాజీనామావల్ల యు. పి. సి. సి. తీర్మానంవల్ల ఏర్పడిన పరిస్థితిని గూర్చి చర్చించింది.

కాంగ్రెసు నిబంధనలో నిర్మాణ కార్యక్రమానికి సంబంధించి వున్న అంశాలను అమలు జరపడాన్ని గూర్చి పరిశీలన జరిపేందుకు తాను ఒక ఉప సంఘాన్ని నియమించాలని పేటి ఉదయం కార్యవర్గం నిశ్చయించింది.

ఈ సమావేశం 11½ గంటలదాకా జరిగింది. తిరిగి సాయంత్రం 6 గంటలకు సమాలోచనలు ప్రారంభం అవుతాయి.

మరి కొంతమంది, నెహ్రూ రాజీనామాను అంగీకరించడం, అంగీకరించకపోవడం, అంతా కాంగ్రెస్ అధ్యక్షుని అధికారంలో వుంది; కార్యవర్గ సభ్యులను నియమించిన వారు ఆయనే గనుక, రాజీనామా సంగతి గూడా చూడవలసింది ఆయనేనని అంటున్నారు. అయితే, నెహ్రూ రాజీనామావల్ల ఏర్పడే విపరిణామాలు తీవ్రంగా వుంటాయి గనుక, ఈ వ్యవహారాన్నంతా ఏ. ఐ. సి. సి. ముందు వుంచడమే యోగ్యమని తక్కినవారు భావిస్తున్నారు. కార్యవర్గం ఈ విషయాన్ని గూర్చి సాయంత్రం మళ్ళీ చర్చిస్తుంది.

ప్రొద్దున్నుంచి మధ్యాహ్నం 11½ గంటలదాకా ఈమూడు గంటలసేపుజరిగినచర్చల ఫలితంగాను కార్యవర్గం నెహ్రూ రాజీనామా విషయంలో ఒక నిర్ణయానికి రాలేకపోయింది. ఈ విషయాన్ని సమాలోచించడానికి ఏ. ఐ. సి. సి. సమావేశాన్ని జరపడం యోగ్యమని చాలామంది అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది. పండిత నెహ్రూకు ఈ కార్యవర్గంలో విశ్వాసము లేకపోవడం వల్లనే, ఈ రాజీనామాకు కారణం అయినదని కొందరంటున్నారు. అంతమాత్రమే కాక ప్రస్తుత కార్యవర్గం రాజీనామాఇచ్చి కాంగ్రెసు వ్యవహారాల పన్నింటిని, మీరే మోసుకోండని నెహ్రూకుఅప్పగిస్తే, సరిపోతుందని మరికొందరు సూచిస్తున్నారు. ఏదైనాసరే, ఏ. ఐ. సి. సి. వి సమావేశపరచి, దాని అభిప్రాయం ఎట్లావుంటే, అట్లా నడవడం మంచిదని, అధికసంఖ్యాకుల భావనగా కన్పిస్తున్నది. అది రాజీనామా ఇవ్వమంటే ఇవ్వడం, వద్దంటే మానడం కార్యవర్గం ఇదిగా వుండాలన్న భావం ఇప్పుడు ద్యోతకమైనట్లు తెలుస్తున్నది.

ఇవ్వాళ్లకుదయం జరిగిన ఈచర్చలన్నీ మూలజాబాజీచర్చలుగామాత్రమే పరిగణింపబడుతున్నాయి. లేపుపాయంత్రానికైనా ఈ విషయంలో కార్యవర్గం ఒక నిర్ణయానికి రాకపోవచ్చునని అనుకుంటున్నారు. ఇవ్వాళ్ల సాయంత్రం డా॥ బి. సి. రాయ్ వస్తారు. ఎట్టి నిర్ణయం తీసుకునేముందైనా, ఆయనతో సమాలోచించాలని కార్యవర్గం భావిస్తున్నట్లు వుంది. కేస్కార్ వ్యవహారంలో డా॥ రాయ్ నెహ్రూతో చెంగుమూడు॥, ఢిల్లీలోనుగూడా సమాలోచనలు చాలా సార్లు జరిపివున్నారు. అందు ఇప్పుడుగూడా జాయకులమధ్య అట్టి సమాలోచనల జరగడంయొక్క అవసరం, ఏదోఒక పరిష్కారమార్గాన్ని కనిపెట్టవలసిన అవసరం గుర్తింపబడుతున్నది.

ప్రస్తుతం పరిస్థితి ఏవిధంగా పరిణమించేది ఊహించడం కష్టమని ఇక్కడి పరిశీలకులు చెబుతున్నారు. ఏ సందర్భంలోనైనా పండిత నెహ్రూ రాజీనామాను శ్రీ టాండన్ నిరాకరించడం మాత్రం తథ్యం. తనవిషయాన్ని అఖిల భారత కాంగ్రెసు సంఘానికి నివేదించడం కూడా తగదని చాలమంది చెబుతున్నారు. అ. భా. కాం. సంఘం ఇదివరకే తన్నడు పండిత నెహ్రూవిధానాలకు గాని, కార్యక్రమాలకు కాని ప్రతికూల వైఖరి అవలంబించి ఉండలేదు. పైగా ఇప్పుడు ఈ విషయం నివేదిస్తే అ. భా. కాం. సంఘం తీవ్రంగా విమర్శించడానికి పూనుకునే పక్షంలో పరిస్థితి మరింత విషమించక తప్పదు. ఏదైనా ప్రస్తుత పరిస్థితి చాల విషమంగా ఉన్నదనడంలో సందేహమేమీ లేదు. కాంగ్రెసు అధిష్ఠాన వర్గం నుండి పండిత నెహ్రూ నిష్క్రమించడం కాంగ్రెసు సంస్థకు పెద్ద దెబ్బ. ఆనాడు రాబోయే ఎన్నికలలో కాంగ్రెసు పరిస్థితి చాల క్లిష్టమౌతుంది. పండిత నెహ్రూ అభిమతాలకు విరుద్ధంగా గర్చలు జరిపినట్లయితే కాంగ్రెసు సంస్థ బలహీనం కాగలదనీ, పైగా అట్టి చర్యలవల్ల ప్రయోజనం ఉండదనీ ఇక్కడివారు మాచిస్తున్నారు.

పండిత నెహ్రూ రాజీనామావార్త ఇప్పుడు ఢిల్లీలోవున్న కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులను, కేంద్ర ఎన్నికల సంఘ సభ్యులను అశనిపాతమువలె తాకినది. పలుకుబడికల కాంగ్రెస్ వర్గాలలో అపరిమితమైన సంచలనము కనిపిస్తున్నది. రాజీనామాను ఉపసంహరించుకోవాలని పండిత నెహ్రూను ప్రార్థించి, తద్వారా కాంగ్రెసుకు కలుగబోతున్న ఆపదను తప్పించడానికి వారు మార్గాలను, పద్ధతులను ఆలోచిస్తున్నారు. నేటి ఉదయం ఇప్పుడు సమావేశము అవుతున్న కాంగ్రెస్ కార్యవర్గ సభకు హాజరుకావాల్సిందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రియు, పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన సమావేశకర్తయు అగు శ్రీ సత్యనారాయణ సిన్హాగారికి కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు నిన్న రాత్రి 10 గంటలకు ఆహ్వానం పంపారు. ఈ విషయానికి పలుకుబడికల కాంగ్రెస్ వర్గాలవారు అపరిమితమైన రాజకీయ ప్రాముఖ్యం ఇస్తున్నారు.

మదరాసు అసెంబ్లీలో ఖాళీ స్థానాలు

ఉప ఎన్నికలు జరుగవు

మదరాసు, ఆగస్టు 11: గడ్డం సన్యాసిరావు రాజీనామావల్ల, ఆదంటరుక్మిణమ్మగారి మరణంవల్ల కున్జి పోకర్ గారి సభ్యత్వం రద్దువల్ల మదరాసు అసెంబ్లీలో ఏర్పడిన ఖాళీలకు ఉప ఎన్నికలు జరుప వలసరం లేదని ఎలక్షన్ కమిషనువారు మదరాసు ప్రభుత్వమువారి అభిప్రాయంతో ఏకీభవిస్తూ జాబు వ్రాశారు. దీనికి కారణం ఎన్నికలు, త్వరలో జనవరిలో జరుగుచున్నందువల్ల అని తెలుస్తోంది.

అసెంబ్లీ సమావేశ కార్యక్రమం

మదరాసు, ఆగస్టు 11: ఈనెల 20 తేదీనుండి ప్రారంభంకానున్న అసెంబ్లీ సమావేశంలో ప్రాజక్టు నిర్మాణములకు అభివృద్ధి పన్నుపేసే అధికారము బిల్లు, వాణిజ్య పంటల పన్ను హెచ్చింపుబిల్లు చర్చకు రాగలవని తెలుస్తోంది. ఇదేగాక కార్పొరేషన్ జీతికమును పొడిగించుట కున్నూ, ధర్మాదాయాల చట్టమును పొడిగిస్తూ గవర్నరుగారు జారీచేసిన ఆర్డినెన్సు స్థానేకూడ బిల్లులు ఈ సమావేశంలో ప్రవేశ పెట్టుతారు.

ఈసారి సమావేశంలో కార్యక్రమం ముగియనిఎడల సెప్టెంబరులో ఇంకో సమావేశం జరుగగలదని తెలుస్తోంది.

యు.పి.లో ప్రతిపక్షం పోటీ చేస్తాం

కిద్వాయ్ ప్రకటన

లక్నో, ఆగస్టు 10: కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ కార్యవర్గ సభ్యుడు రఫీ అహ్మద్ కిద్వాయ్‌గారు ఈ వేళ యిక్కడ పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ, తమపార్టీ ఉత్తర ప్రదేశ్‌లో రాష్ట్ర శాసనసభ సీట్లకూ, పార్లమెంటు సీట్లకూ ప్రతి నియోజకవర్గంలోనూ అభ్యర్థులను నిలబెడుతుందనీ, జనరల్ ఎన్నికల్లో తాము లేశిగా పెద్దగుతామని యు. పి. మంత్రులు అభిప్రాయపడు తున్నట్లయితే, వారు చాలా పొరపాటు పడుతున్నారనే చెప్పాలని అన్నారు.

జిల్లాల్లో కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ తిరస్కృత పనిచేస్తున్న కార్యకర్తలంతా ఆగస్టు 19 వ తేదీన లక్నోలో సమావేశం అవుతారు. మధ్యప్రదేశ్‌లో ప్రజాపార్టీని సంఘటిత పరిచేందుకు కిద్వాయ్‌గారు పైవారంలో జాన్సీ, బిలాస్పూర్, రాయగడ్ మొదలైన ఊళ్ళన్నీ పర్యటిస్తారు. కిద్వాయ్ గారు ఈ వేళ రాత్రి లక్నోనుంచి అహమ్మదాబాద్‌కు ప్రయాణమైనారు.

విమాన దాడినుంచి రక్షణ సన్నాహాలు

వాషింగ్టన్, ఆగస్టు 10: అటంబాంబులతో జరిగే విమాన దాడి ప్రమాదం నుంచి పరిశ్రమలను కాపాడే నిమిత్తం ముఖ్య ఫ్యాక్టరీలను వివిధ ప్రాంతాలకూ తరలించేటానికి ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు అంగీకరించారు. ఇంతకు ముందుగా ప్రజాప్రతినిధి సభ ఈవిధానాన్ని అంగీకరించటానికి నిరాకరించింది.

ఈవిషయమై ట్రూమన్ ప్రకటన కింది విధంగా వివరిస్తున్నది.

'ఎక్కువగా పరిశ్రమలు వున్న ప్రాంతాల్లో కొత్త ఫ్యాక్టరీలనుస్థాపించేనిమిత్తం ఏడాదికి 1800 కోట్ల డాలరు చొప్పున, కాలిఫోర్నియా నుంచి ఖర్చుపెట్టబడుతున్నది. మన రక్షణ సన్నాహాలను అభివృద్ధిచేస్తున్న వృద్ధికి, అటంబాంబుల దాడి ప్రమాదం పెరిగిపోతున్నది. అందువల్ల మన పరిశ్రమల వుత్పత్తి శక్తిని తగ్గించకుండా, రక్షణకు యింకా గట్టి చర్యలను తీసుకోవలసివున్నది.'

గా విమర్శించడానికి పూనుకునే పక్షంలో పరిస్థితి మరింత విషమించక తప్పదు. ఏదైనా ప్రస్తుత పరిస్థితి చాల విషమంగా ఉన్నదనడంలో సందేహమేమీ లేదు. కాంగ్రెసు అధిష్ఠాన వర్గం నుండి పండిత నెహ్రూ నిష్క్రమించడం కాంగ్రెసు సంస్థకు పెద్ద దెబ్బ. ఆనాడు రాబోయే ఎన్నికలలో కాంగ్రెసు పరిస్థితి చాల క్లిష్టమౌతుంది. పండిత నెహ్రూ అభిమతాలకు విరుద్ధంగా గర్చలు జరిపినట్లయితే కాంగ్రెసు సంస్థ బలహీనం కాగలదనీ, పైగా అట్టి చర్యలవల్ల ప్రయోజనం ఉండదనీ ఇక్కడివారు మాచిస్తున్నారు.

పండిత నెహ్రూ రాజీనామావార్త ఇప్పుడు ఢిల్లీలోవున్న కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులను, కేంద్ర ఎన్నికల సంఘ సభ్యులను అశనిపాతమువలె తాకినది. పలుకుబడికల కాంగ్రెస్ వర్గాలలో అపరిమితమైన సంచలనము కనిపిస్తున్నది. రాజీనామాను ఉపసంహరించుకోవాలని పండిత నెహ్రూను ప్రార్థించి, తద్వారా కాంగ్రెసుకు కలుగబోతున్న ఆపదను తప్పించడానికి వారు మార్గాలను, పద్ధతులను ఆలోచిస్తున్నారు. నేటి ఉదయం ఇప్పుడు సమావేశము అవుతున్న కాంగ్రెస్ కార్యవర్గ సభకు హాజరుకావాల్సిందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రియు, పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన సమావేశకర్తయు అగు శ్రీ సత్యనారాయణ సిన్హాగారికి కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడు నిన్న రాత్రి 10 గంటలకు ఆహ్వానం పంపారు. ఈ విషయానికి పలుకుబడికల కాంగ్రెస్ వర్గాలవారు అపరిమితమైన రాజకీయ ప్రాముఖ్యం ఇస్తున్నారు.

పశ్చిమకృష్ణాజిల్లా కాంగ్రెసు ఎన్నికలు

శ్రీ కాళేశ్వరరావు వర్గంవారి వైఖరి

విజయవాడ, ఆగస్టు 11: పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసుఎన్నికలనుండి, శ్రీ కాళేశ్వరరావు వర్గంవారుం విరమించుకొంటారాకో అని యిక్కడ కాంగ్రెసువర్గాలలో చాలామంది అనుమానిస్తున్నారు. ఎన్నికల్లో పక్షవర్గం వారు జరిపిన అక్రమాలు, వాటికి జిల్లా కాంగ్రెసు ఎన్నికోద్యోగి ప్రోత్సాహము, యీ మొదలగువాటిని తెలుపుతూ, కాంగ్రెసు అధ్యక్షునికి తాము తంతి యివ్వదలచినమాట నిజమేనని కాళేశ్వరరావుగారు అంగీకరించారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెసు ఎన్నికల కార్యక్రమంనుంచి తన వర్గం వారు విరమించుకోవాలేమో పలహో యివ్వదలసిందిగా సూచాటాండన్ గారిని కాళేశ్వరరావుగారు అడిగారట అయితే, ఎన్నికల్లో జరిగిన యీ అక్రమాల విషయం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు తప్పకుండా విచారించి, పరిస్థితి చక్కబరుస్తాడని అల్లూరి సత్యనారాయణ రాజుగారు తమకు హామీ యిచ్చినట్లు కాళేశ్వరరావుగారు తెలుపుతున్నారు.

జిల్లాకాంగ్రెసు ఎన్నికలనుంచి కాళేశ్వరరావుగారి వర్గానికి తెందిన ఆర్గురు, ఇల బంతిం మీద ఉపసంహరించుకోవడం దీనిని ఎన్నికోద్యోగి ఆమోదించడం జరిగిందనీ తిత్తిలితిగానే వ్యవహారం యిలా పరిణమించిందని తెలుస్తున్నది.

గత మూడు రోజులనుండీ కాంగ్రెసులో ఒక వర్గంవారిని, యీ వ్యవహారం కలతపరుస్తూనే ఉన్నది. స్వ. వి.

కృష్ణ గోదావరి జలాల పంపకం

ప్రభుత్వం సమాలోచనలు

మదరాసు, ఆగస్టు 11: కృష్ణగోదావరి జలాల పంపకాన్ని గూర్చి ఢిల్లీ పర్యటన రాయబారవర్గం వారు నేడు మదరాసు ప్రభుత్వముఖ్యమంత్రికి యితర మంత్రులకు ఢిల్లీలో జరిగిన ఒప్పందాన్ని సరించి నివేదించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి కుమారస్వామిరాజా ఆర్థిక మంత్రి గోపాల రెడ్డి పబ్లిక్ వర్క్సుమంత్రి కళత్రపల్లి రవీన్యూమంత్రి నీలారామిరెడ్డి ఆర్థిక పబ్లిక్ వర్క్సు శాఖల కార్యదర్శులు చీఫ్ ఇంజనీరు ఏ. ఆర్. వెంకటాచారిగార్లు హాజరైనారు. ఢిల్లీలో జరిగిన ఒప్పందం ప్రకారం కృష్ణా గోదావరి జలాలు నూటికి 67 వంతులు మదరాసుకు 33 వంతులు హైదరాబాదుకు 34 వంతులు బొంబాయికి ఒక వంతు మైసూరుకు యివ్వటానికి నిశ్చయమైంది. ఈ ఒప్పందంవల్ల రామపాద సాగర ప్రాజెక్టు నిర్మాణానికి ఆ

ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1951 సం॥ ఆగస్టు 12-వ తేదీ, ఆదివారము

యావద్భారత పోటీలో బహుమతి పొందిన ఎనిమిదవ కథ

పిరికితనం

రచన: శ్రీ ఆర్. వేణుగోపాలరెడ్డి

మాలో, ఎవరో, ధైర్యాన్ని గురించి ప్రస్తావించాడు. ఇక చూసుకోండి వడిగళ్ల వర్షం ప్రారంభమైంది. తన పూర్వాశ్రమ విశేషాలతో వ్యంగ్య డబ్బాయింపులతో వటంలో ఒక్కటుణం కూడ వృధా పోనియ్యని మేజర్ గారు తిరిగి మా మీద దాడి ప్రారంభించారు. తాయన అనుభవాలు వినీవినీ, మాకు విసిగెత్తి పోయినప్పటికీ జానిని ఆపే దమ్ములు మాలో ఒక్కరికీ లేవు.

కాని యీ రోజున మాత్రం, తలకని తలంపుగా మేజర్ గారి వాక్ప్రవాహానికి అంతరాయం వచ్చింది. ఎప్పుడూ మౌనంగా ఉండే డాక్టరు గారు అడ్డు తగిలారు. మేజర్ గారు కూటాత్తుగా వచ్చిన యీ అంతరాయానికి అప్రతిభుడై, కోపంవచ్చి విరవిరలాడుతూ కూర్చొన్నారు.

డాక్టరుగారు తన మామూలు ధోరణిలో బహుమెమ్మదిగా ఇట్లా అన్నారు:

కథమన్నా స్త్రీ గల మేజర్ గారి ప్రసంగానికి అడ్డు వచ్చినందుకు నేను నిజంగా ఎంతో విచారిస్తున్నా. అయితే ఇటువంటి ధైర్యసాహసాలు, శౌర్యాలన్నిటిని అంతిమలక్ష్యంగా నిజమని విశ్వసించకలేను. ప్రపంచంలో అసలు సంపూర్ణంగా ధైర్యవంతుడనే వాడు ఒక్కడూ లేడు. ప్రతివాడికీ ఎక్కడో ఒక చోట తాళుకు తప్పకుండా ఉంటుంది. ధైర్యం, పిరికితనం అన్నవి పరిస్థితులమీద ఆధారపడి నటువంటివి మాత్రమే.

నేను డాక్టరు వృత్తిలో ప్రవేశించిన మొదటిరోజులలో ఒక ఘటన జరిగింది. ఆ విషయాన్ని మీకు చెప్పదలచుకున్నాను. ఇప్పుడు నేను చెప్పబోయేది జాన్ అనే ఒక వ్యక్తి నిగురించి. అతడు ఒక రోజున, తాలు గేండ్ల కయస్సు గల తన కొడుకును వెంటబెట్టుకొని నా వద్దకు వచ్చాడు. ఈ జాన్ కుంటి ఒడ్డూ పొడుగైనవుడికి. ప్రపంచమంతా అతడి కం. చాలా ఆరోగ్యకరుడుగా ఉన్నట్లు కనిపించాడు. ఇటువంటి జాన్ డాక్టరుమైన నాదగ్గరకు ఎందుకు వచ్చాడా అని ఆశ్చర్యపోయి, కుతూహలమైనా ఆసక్తిగా ఉన్న నేనాయన కుర్రవాడివంక చూశాను. కాని జాను కూడా నుంచి ఆరోగ్యంగానే ఉన్నాడు.

'డాక్టరుగారు' నేను మీ దగ్గర కొచ్చింది మీయిద్దరినిగురించిను. నేను పూర్తిగా పిరికివాడిని డాక్టరుబాబూ! పిరికితనం నా నరనరాలలోను జీర్ణించుకొని పోయింది. నేను ఎంత పిరికి వాణ్ణంటే ... అతని మాటలు నన్ను పూర్తిగా ఆశ్చర్య చకితుణ్ణి చేసినాయి. అతడు చెప్పేదాన్ని ఏమీ నేను నమ్మలేక పోయాను.

ఆ మాటలకు అడ్డువస్తూ, 'ఏమిటి! ఏమిటి మీరు చెప్పేది? అని అన్నా. అతడు కుక్కిమాసంతోను, జాలి మాటుతోను యిట్లా అన్నాడు. అవును డాక్టరుగారు నేను పట్టి పిరికివాణ్ని. నా ఆకారం అట్లాగనిపించక పోయినప్పటికీ పిరికితనం నాలోపూర్తిగా జీర్ణించుకొని పోయింది. పసితనం నుంచి నేను పట్టి పిరికి వందని. చీకటి అంటే నాకు మహాభయంగా ఉండేది. ఉడుములు, పెరుగులు అంటే నాకు చచ్చేటంత భయం. కొంచెం ధీరమైన మనిషి ఎవరు కనిపించినా నా గుండెల్లో రైళ్లు పరుగెత్తేవి. ఇంకెందుకు మామూలు పిల్లలు, కుర్రవాళ్లుకూడ నేను ఆడికి పోయే వాడిని. నాతోటి ఇతర పిల్లలు పోట్లాడు కోవటంగాని, కొట్లాడుకోవటం కాని నేను చూడలేక పోయేవాడిని. వెర్రులు కనుపించినా, బాధపడుతున్నవారు కనుపించినా భయంతో రాత్రి నాకు నిద్రకలలు వచ్చేవి.

వీళ్ళు వస్తున్నారోయ్ ఈ భయాన్ని తంతుమన్నాటానికి ప్రయత్నం చేస్తూ వచ్చాను. పిరికివాడు ఉండటం అంటే ఎంత ఘోరమో నాకు తెలుసు. ఈ పిరికితనమే అవస్థనుంచి బయటపడటానికి నా సర్వశక్తులూ వినియోగించి కృషి చేశాను. నెమ్మది నెమ్మదిగా నేను కొంతవరకు కోలుకోగలిగాను.

అప్పుడు నేను పెళ్ళి చేసుకున్నా. నా భార్య చాలామంచిది. కొంత పొసుగుగలది కొంత ఉన్నాయం కొంత ఉద్దీప్తి అనులో కనుపిస్తూ ఉంటాయి. అప్పుడప్పుడు ఆమెతో నాకు గుండె ధైర్యంతక్కువని అంటూవుండేవాడిని. ఆ మాటకు ఆమె అతిచులకనగా తోసి వేస్తూ, మీరేమండీ మీ కంటే ధైర్యం గల వాళ్లెవరున్నారు. అని నన్ను ఉత్సాహపరిచేది. ఆమె నాకు ఎంతో మంచిదనూ, నంతో మనూరలిగిస్తూ, నా భయాన్ని మరచిపోయేటట్లు చేసింది. ఈ విధంగా నేను ఒక కొత్తవ్యక్తి నయ్యాను.

"ఇట్లా వుండగా ఒకనాడు ఒక దుర్భరమైన సంఘటన జరిగింది. ఒక రోజు సాయంకాలం నేను పిల్లవాడిని తీసుకుని షికారు వెళ్లాను. ఇంటికి వెళ్ళేసరికి ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. ఇట్లా ఎప్పుడూ వుండేదికాదు. ఆశ్చర్యంతో నేను లోపలికి వెళ్లి నలుమూలలా చూశా. ఉన్న ముగ్గురు నౌకర్లలోను ఒక్కడు కూడ కనుపించలేదు. నా భార్య మంచంమీద నిద్రపోతున్నట్టుగా పడివుంది. నేను పక్కనే ఉద్రేకాన్ని అణచుకొంటు న్నట్టుగా గుటకవేసి, సమూధానం చెప్పటం ప్రారంభించాడు. అతని స్వరం వినగానే నేను తిగ్భ్రాంతుణ్ణయ్యాను. ఇంతటి ప్రభ్యోండమైన వ్యక్తికి, గొంతు చాలపిలగా ఉండటం నా కాశ్చర్యమైంది. ఆవ్వరం కీడు మంటూ ఆడంగిరికిగా ఉంది.

'డాక్టరుగారు' నేను మీ దగ్గర కొచ్చింది మీయిద్దరినిగురించిను. నేను పూర్తిగా పిరికివాడిని డాక్టరుబాబూ! పిరికితనం నా నరనరాలలోను జీర్ణించుకొని పోయింది. నేను ఎంత పిరికి వాణ్ణంటే ... అతని మాటలు నన్ను పూర్తిగా ఆశ్చర్య చకితుణ్ణి చేసినాయి. అతడు చెప్పేదాన్ని ఏమీ నేను నమ్మలేక పోయాను.

ఆ మాటలకు అడ్డువస్తూ, 'ఏమిటి! ఏమిటి మీరు చెప్పేది? అని అన్నా. అతడు కుక్కిమాసంతోను, జాలి మాటుతోను యిట్లా అన్నాడు. అవును డాక్టరుగారు నేను పట్టి పిరికి వ

ONCE AGAIN AT LESS THAN Half Price.

FOR 15 DAYS ONLY.

WRIST WATCHES MADE IN FAMOUS SWISS... FACTORIES. EACH-GTD. 5 YRS.



GERMAN POCKET WATCH... 24/- 11/-
" SUPERIOR QUALITY.... 28/- 13/-
ENGLISH ALARM TIME PIECE 36/- 18/-

NO.535. SIZE 8
8 JEWELS ROLLED GOLD 36/- 34/-
15 JEWELS " GOLD 96/- 45/-
15 " R.GOLD 20 MICRONS 70/- 48/-

NO-536, SIZE 8
13 SIZE CHROME CASE 36/- 18/-
5 JEWELS CHROME " 54/- 28/-
15 JEWELS ROLLED GOLD 98/- 48/-
15 J. " " 20 MICRONS 110/- 52/-

NO.537, MIRAJ SHAPE SIZE 8
5 JEWELS CHROME CASE 45/- 22/-
5 " ROLLED GOLD " 52/- 25/-
POSTAGE FREE ON ORDER FOR 2

H. DAVID & CO.
POST BOX NO. 11424 CALCUTTA.

అమృత ప్రాస

సర్వమేహములు, మేహపొడలు, జీవ-వీర్య, శుక్రవ్యాధులు, మలబద్ధము, కీళ్ల నొప్పులు, నడుము నొప్పులు, కాళ్ల చేతుల మంటలు, తిమ్మిరెక్కలు మొదలగువని హరించి, శుక్రమును శుద్ధిపరచి, వృద్ధినొందింపును. 20 తు డబ్బాకు. 3/3/-.

వైద్య మార్తాండ సుబ్రహ్మణ్యం
ఇండియన్ మెడిసన్ హౌస్
బకింగ్ హాంపేట - విజయవాడ. 2.
(ఎం. ఆర్. కె. కె. వర్మ)



(బహిష్కృ) పి హెచ్చువంశ అగి పోయినను. నిరపాయమైన ఋతు స్రవ రక్తి (గవర్నమెంటు రిజిస్టరు) చేసినవిధాన ఒక్కరోజాలో. తిరిగి యథాప్రకారము మొదలాపెట్టును. రూ 7-0-0 వంతాన నిరోగమగుట కర్మత్రి శాస్త్రాంగరము రూ 41-పిల్లలకాలము రూ 7-8-0. పి. పి. అదనాలు 14.

(ఒరుబీజము) పి పత్ర కాయ వాత. జారకాలు, ఒరుబీజము, జాతరోగము. పి హెచ్ అయిల్‌తో వెంటనే నివారించబడును మొదు వారుట, కాపు. కాపు శీఘ్రమే. పోవును రూ 4 లోపికి మందు రూ 3

KAVIRAJ R N CHAKRAVARTY (A P)
BHAWANIPORE — CALCUTTA 2.
స్టాకిస్టులు:- మెస్సర్సు మిల్లర్ అండ్ మిల్లర్, 157, బ్రాడ్వే, మద్రాసు.

కావలెను

రెడీ స్టాకులనుండి కాస్టిక్ సోడా, సిల్కీ గాజు, ఫేకులు గాజు భారీ లాట్లలో కొనుటకు సిద్ధముగా వున్నాము. వివరములకు, బాక్సు నం. ర/1461 C/o ఆంధ్రపత్రిక, మద్రాసు.

ప్రకటన

సోడా వాటర్ సామానులకు అనగా గాజు, సిలిండర్లు, ఎసెన్సులు, కార్కు, గ్రాకార్కులు, సీసాలు, రసాయనములు, లేబిల్సు వగైరాలకు మాతో లావాదేవీలు జరపండి. ధరలు మిక్కిలి ఆకర్షణీయమైనవి. ధరల జాబితాకు వ్రాయండి.

Messrs. Mukherjee & Sons,
3, Ezra Street, Calcutta 1.
Tel. add: Tardasu, (Calcutta)

పుస్తకములు

గ్రామ కరణము, మునసబు అందు పరీక్ష పుస్తకములు కావలసినవారు తమదగిన చిరునామా వ్రాయవలెను. వారిరువురిలో నాగభూషణరావు S/o Late Lakshminarasimham కాలేజి స్ట్రీట్, గుంటూరు జిల్లా.

చిట్ టెండరు నోటీసు
హైవేస్ డిపార్టుమెంటు

అనంతపురం హైవేస్ డివిజనల్ యింజనీయరుగారు కీలు పేజిన టెండర్లు 81-8-51-న లేదా పాయంత్రము 4 గంటలవరకు తన ఆఫీసునందు కళ్యాణదుర్గం జిల్లా బోర్డు హైస్కూలు భవనపు మిగత పనిని ముగింపు చేయుటకుగాను టెండర్లు పుచ్చుకొందురు.

2. టెండరు షెడ్యూలు ప్లానులు వగైరాలు డివిజనల్ యింజనీయరు ఆఫీసు మేనేజరుగారివద్దనుండి ఆఫీసు పనిచేయు దినములందు రు 5-1-8 లు చెల్లించి పొందవచ్చును.

3. రు 2,150/- లకు ఖజానా రశీదును టెండరుతో జతపరచవలయును.

4. టెండర్లో యిక్కడకంటూర్పు పర్టిసిటేటు జతపరచి పంపవలయును. అట్లు పంపనియెడల టెండర్లు నిరాకరించబడును.

(సం) యం. రామచంద్రరావు,
డివిజనల్ ఇంజనీయరు, హైవేస్,
4-8-51. అనంతపురం.

కావలెను

అనకాపల్లి మ్యునిసిపాలిటీ అనకాపల్లి

ఈ దిగువ వుద్యోగములకు అర్హతగల అభ్యర్థులను కోరబడుచున్నవి. దరఖాస్తులు తమ వయస్సు, కులము విద్యార్హతలు తెలియపరచవలెను.

(1) సైన్సు బి. యిడి. పోస్టులు-2 రూ. 75-5-145.
(2) ఒక లెక్కలు బి. యిడి. రూ. 75-5-145.
(3) కొయ్యపనిలో క్రాఫు ఇన్‌స్ట్రక్టరు- రూ. 50-2-90.
(4) ఇద్దరు డ్రిల్లకు టెయిలరింగు ఇన్‌స్ట్రక్టర్లు రూ. 50-2-70-2½-95.

బి. యిడి. అర్హతలంటేని, సైన్సు, లెక్కలు, గ్రాడ్యుయేట్లుకూడ దరఖాస్తులు పంపుకొనవచ్చును. వారి జీతము రూ. 65/-.

నోటు: రూలు ప్రకారం కరువు భత్యము యివ్వబడును.

(సం) యస్. సీతాయతామ్య,
కమీషనరు.

'బాదల్' హిందీ-చిత్రంలో మధుబాల, పూర్ణిమ.

చంఘిజ్ ఖాన్

(శేష పేజీ తరువాయి)

'ఆశ్చర్యంగా—ఇప్పుడీ అభిప్రాయ మెందుకు కలిగింది?'

'ఈఅభిప్రాయం యిప్పుడుకొత్తగా కలిగిందిగాదు-బహుశా చాలా రోజుల నుంచీ నామనస్సులోవుండివుంటుంది. ఈ శంతోష సమయంలో మైమరచి వుండటంచేత అలా బయటికి వెళ్లాక్తుగా వచ్చేసుంటుంది.'

'అసలు ఈమాట నీకు ఎందుకు తోచిందో నాకు అర్థంకావటంలేదు.'

'నాకుఒక్కదానికేకాదుప్రభూ!-అంతా అనుకుంటున్నారు.'

'అంతా?—అంతా ఎవరూ?'

'ప్రజలంతా'

'అంటే?—'

'బాధ్యతగలవులంటున్నారు—క్రిస్టియన్ విప్లవులంటున్నారు-ముసల్మానీయ మార్పీలంటున్నారు—ఒక రేవిజీ తిండాలలోవున్న ఆబాల గోపాలం అదేమాట అంటున్నారు.'

'వాళ్లు అలా అనుకోవటానికి నేను చేసిన ఘనకార్యమేమిటి?—'

'మీకింకా తెలియడంలేదు గాని—మీరు మహాపురుషులు. గోబీప్రజలను ఉద్ధరించటానికి గోబీలో అవతరించిన సూటూజోగ్డా'-

ఆ మాట నిజానికి చమూగా కంటగింపు కున్నాడు. ఛీఛీ! ఆ మాట అనబోకు, నాకు అసహ్యం. నేను జోడ్గానూ గీడ్గానూ కాను. నేను విజ్ఞానకుతుడైన మానవుణ్ణి. ప్రజల్ని ఉద్ధరింతుగే విజ్ఞానంతో ఉద్ధరించుకొనాను. నేను దేవుణ్ణికాను- ఆమాయ మాట లన్నీ మానాడు పెయాజిక చేస్తు పుంటూ వుంటాడు. నాకు అసహ్యం.!

పెయాజిక మీద అతనికి అంతర్యంలో రేఖగా అణగివున్న యీర్ష్య అస్త్రీకి అర్థమైంది. ఆ అగ్ని రేఖను ప్రజ్వలింప చెయ్యటానికి ప్రయత్నించింది.

'పెయాజికకూ మీకూ సంబంధ మేమిటి?- అతగాడు అజ్ఞానంలో కొట్టుకు లాడుతున్న పట్టి అడవిమృగం. అయినకొడికి జనాన్ని హత్యలు చేయటం తప్ప అతను బానిసచేసి యేడి చింది యెంతమందిని- ఛీ ఛీ! అసలు అతను దగ్గిరగా వస్తే యేదు కంపు కూడా కొడుతాడు—మీ అన్నను అంటున్నానని మీకు కోపమొస్తుందేమో గాని పట్టి గోబీజడలబర్రె రకంగాని అతనికి తెలివితేట లెక్కడేడిశాయండికి? ఆ స్త్రీ తన్ను మెచ్చుకుంటున్నా తన అన్నగారిని అలాతూల నాడటం చమూగాకు కంటకమనిపించింది. సహించుకోలేక పోయాడు.

'బాబూ! నువ్వు చాలా పొరపాటు పడుతున్నావ్. ఖాఖాన్ పెయాజిక్ మహావీరుడు- గోబీ జాతులను సమీకరించి ఉద్ధరించిన మహానుభావుడు!

'ఈ కోతలకేమి లేద్దురూ—ఆయన సమీకరించిం దేమిటండి— ప్రతుకు దెరువుకు అంతా ఒకటిగాకలిసి బ్రతకా లనుకుంటున్నారుగాని ఇందులో యీయన పెలకెట్టేం దేమిటి?—

అన్నంపెట్టాడా, గుడ్డయిచ్చాడా?—ఒక సంవత్సరంపాటు మీకు అవకాశ మిస్తే, అప్పుడే యీ పైమాటలేమంతా మీరు ఎలా బంగారుతల్లిని చేసిపారేశారో చూడండి!'

'నీవన్నమాట నిజమేగాని— ఖాఖాన్ పెయాజిక రక్షణలోవున్నాను నే మాట లేకపోతే యిదంతా మన మేమీ చెయ్యలేమేమో?'

'నివిటండి మీ పిరికానీ—మీరు నిలబడాలిగాని— ఇలాంటి మహాపురుషుడు కష్టపడుట కనుపించుతుంటే గోబీప్రజలు మెదలకుండా ఊరుకుంటారా?— రేపిపాటికి ఆయన్ను తప్పుదిగమని మిమ్మల్నే కూర్చోబెడతా రేమో యెవరుచూశారు'—

ఆ మాటవిని చమూగాకు కొత్త గనుర్పొడిచింది. ఏదో విషవాయువు కుట్టినా అలముకుంటుంపట్టు కంగారయ్యాడు— చిబాల్న లేచి నిల్చుని కఠోరంగా అరిచాడు.

'బాగూ ఖాటూకా— ఇప్పుడు నువ్వు మాట్లాడిం దేమిటి?—'

'అయ్యో!- ఎందుకింతలో అంత కోపంవచ్చింది?— ఇప్పుడు నే నే మన్నానని?—'

'ఏమనట నేమిటి— నిన్నుమాట్లాడిం దేమిటి?'

'ఏమండీ— నాకర్థ కొన్నవా డనుకున్నాను— ఇందులో తప్పే మిటి— తూమాట తనకర్థమనురించి యే అనుకోకూ!'

సినిమా

రాజకుమారి	
అశోక్	'బాదల్' (హిందీ)
బిల్లింగ్టన్	'సగాయ్' "
కాపిటల్	'దీదర్' "
స్టార్	'హాల్ చల్' "
నయాని	'శీష్‌మహల్' "
లక్ష్మి	'దీవాలీ' "
జనత (పల్లావరం)	'పంపారం' తెలుగు
కాసినో	- 'పాతాళభైరవి'
శ్రీకృష్ణ	(తమిళం)
చిత్రా	
ప్రాచ్యే	"మోహనసుందరం" "
సరస్వతి	
ప్రభాత్	
పారగన్	'దేవకి' "
కపాలి	'అపూర్వసహోదర్ గళ్' "
క్రౌన్	'శివకవి' "
నవ	'తిరువిళయాడల్' "
గెయిటీ	'మనోన్మణి' "
సాగర్	'వికటకవి' "

Minerva: The Flame And The Arrow
Midland: Two Weeks With Love
New Globe: Trcasure Island
New Elphinstone: Fury of The Congo
Roxy: The Sinner of Magdala
Kinima Central: Holt of the Secret Service

అనార్కలీ

ఫిలింకార్ వారి 'అనార్కలీ' హిందీ చిత్రము షూటింగు గత ఏప్రిల్ 15 న ప్రారంభమైంది. దీనికి దాదాపు 80 లక్షల రు. వ్యయం కానవలసి అంచనా వెయ్యబడింది. అనార్కలీ పాత్రను మీనాకుమారి, సలీం పాత్రను కమలీకపూర్, జోధాబాయిపాత్రను నిగారా నిర్వహిస్తున్నారు. ఇందులో మొగలుల వైభవం అంతా రూపించ బడుతున్నది. దీనికి కమల్ అమ్‌రోహి దర్శకులుగా వున్నారు.

ఘుంగ్రూ

'దీదర్' చిత్రనిర్మాత కాశీంద్ర జైన్ ప్రస్తుతం నిర్మించుతున్న 'ఘుంగ్రూ' హిందీచిత్రి నిర్మాణం పూర్తికావచ్చినది. హీరో బోస్ దర్శకుడు, సి. రామచంద్ర సంగీత దర్శకుడు. ఇందులో ఓమ్ ప్రకాశ్, సుమిత్రాదేవి, పల్ దీప్‌కార్, ముఖ్య పాత్రలు నిర్వహిస్తున్నారు. ఈచిత్రం 'దీదర్' కంటే కూడ బాగుండగలదని తెలుస్తున్నది.

ప్రభుత్వ వార్తా చిత్రాలు

భారత ప్రభుత్వ ఫిల్మ్‌శాఖవారు ఇటీవల తయారుచేసిన కొన్ని వార్తా చిత్రాలనూ, డాక్యుమెంటరీలనూ 9వ తేదీసాయంకాలం మద్రాసు పత్రికల వారికి చూపించారు. వార్తాచిత్రాలూ డాక్యుమెంటరీలూ తీయటం ఒక పెద్ద విద్య. ఈవిద్యలో పారంగతులైన వారు చాలా మంది నిర్వహిస్తేనేగాని ఇవి తయారు కావు. మన దేశంలో వీటిని తయారుచేయటం యుద్ధ కాలంలోనే ఆరంభమైంది. అయినా మనదేశంలో కొన్నిమంచిడాక్యుమెంటరీలు తయారయాయి. వాటిలో ఒకటి అంతర్జాతీయ ప్రదర్శనంలో కూడా ఎన్నిక గన్నది. 9 న ప్రదర్శించిన డాక్యుమెంటరీలలో కూడా 'హిమాచలప్రదేశం' 'ఆలిండియా రేడియో' అన్న డాక్యుమెంటరీలు చాలా బాగున్నాయి.

బాదల్

పద్మాఫిలింసువారి 'బాదల్' అనే హిందీ జానపదచిత్రం మొన్న శుక్రవారంనుండి మద్రాసు రాజకుమారి, అశోక థియేటర్లలో ప్రదర్శింప బడుతున్నది. ఆంగ్లంలోని రాబిన్ హుడ్ కథల నాధారంగా తీసుకొని యీ చిత్రం నిర్మించబడింది. ఇందులో వీరకృష్ణంగార రసాలు ప్రాధాన్యత వహించాయి. అందుచేత చిత్రం మొదటినుండీ చివరిదాకా ఆకర్షణీయంగా ఉంది. దీనికి చక్కని ఫోటోగ్రఫీ కూడ తోడ్పడింది. 'బర్సాత్' చిత్రానికి సంగీతం సమకూర్చి ప్రసిద్ధికెక్కిన శంకర్, జైకిషన్‌లు దీనికి కూడ సంగీతం సమకూర్చారు. ఇందులో ముఖ్యపాత్రలను మధుబాల, ప్రేమ్‌నాథ్, పూర్ణిమ, హీరాలాల్ నిర్వహించారు. దర్శకుడు అమియ చక్రవర్తి, 'బాదల్' జనరంజకమైన చిత్రం.

వారఫలాలు

ఆగస్టు 12 వ తేదీ మొదలు 18 వ తేదీ వరకు

శ్రీ రావినూతల ఆంజనేయులు

గ్రహస్థితి

రవి 16 వరకు సింహరాశిలో (కటకం) తర్వాత బుధ శుక్ర - శేషులతో (సింహం), నవమ (మీనం) రవి (కన్య) రాహువు (కుంభం) చంద్రుడు వృశ్చిక, ధనుర్మకర కుంభాల్లో.

గ్రహరాశ్యంతర యోగములు

12 బుధ చంద్ర శుక్ర చంద్ర (శేంద్రం) గురుచంద్ర (కోణం) 13 శుక్ర (వక్రారంభం) రవి చంద్ర (శేంద్రం) 14 బుధచంద్ర శుక్రచంద్ర (కోణం) గురు చంద్ర (శేంద్రం) 15 కుజ చంద్ర (యుతి) 17 బుధ (వక్రారంభం) 18 బుధ చంద్ర శుక్ర చంద్ర (సమసప్తకం).

మార్కెట్టు మార్పులు

పెండింగంగారాల్లో కొంత అభివృద్ధి అగపడుతుంది. తాతాయి సుములు వారాంతంలో కొంత హెచ్చుతగ్గు. ఈ హెచ్చుతగ్గులను అమ్ముకొనికి విని యోగించుకొండి. మిర్చీ పసుపూ నూనెలూ మరికొంత తిన్నగవని.

శుభముహూర్తములు

15 తేది (శ్రావణ శు॥ 15 బుధ వారం 11 గం॥ 50 ని॥ లకు వివాహ ఉపనయనములకు శుభం.

మిలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1 పాదం)

ఈ వారంలో 15 ఉదయంవరకు-మీరుచేసే అలోచనలకూ-జరిపే పనికీ సంబంధం ఉండదు. 12, 13 లో విశ్రాంతి అవసరం. ప్రారంభించిన పని సక్రమంగా ముగియదు. 14 ఆరోగ్య భంగం. ఆశాభంగంవల్ల విచారం కలుగుతుంది. సంఘవ్యవహారాలు విసుఖంగా యుంటవి. నూతనయత్నం. పరిష్కారాలూ పైవారానికి మార్చుకోండి. 15, 16 లో అప్రమత్తులు కలుగుతారు. శుభ సంప్రతింపులు కలుగుతవి. వస్త్రాలూ అలంకరణ వస్తువులూ కొంటారు. 17, 18 శుభవార్త ధన లాభం.

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో 12, 17, 18 లో ప్రయాణప్రయత్నం నిర్విఘ్నంగా సాగవేరుతుంది. బుద్ధిమంతుల సలహా పొంది వ్యాపార ఉద్యమాలు నిర్విఘ్నంగా జరుపు పుంటారు. ఆరోగ్యం మేలుగా యుంటుంది. 13, 14 లో శుభకార్య ప్రస్తావనలు సాగవేరుతవి. యంత్రాలూ భూములూ కొనవానికి అమ్మడానికి అవకాశాలు ఎక్కువ. 15,16లో సంఘకార్యాలుఎటూ మొదలనివ్వవు. ఆరోగ్యం కొంత తిన్నగుంది. ఉద్యోగ వాకరీల్లో శ్రమ ఎక్కువ. 17, 18 లో విందు వినోదాల్లో పాల్గొంటారు. 17 శుభవార్త.

మిథునం (మృగశిర 3, 4, పాదాలు ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈవారంలో గ్రహబలం 16 వరకూ అనుకూలతను సూచించదు. కుటుంబంలో మనస్సునకు తొందరను కలిగించే పరిస్థితులు కలుగుతవి. ఆర్థిక చిక్కులుఎక్కువ. ఆరోగ్యం కూడా తిన్నగాయుండదు. విద్యార్థులకువిద్యాభంగం స్త్రీలల్లో విరోధాలు యుంటవి. అన్ని వ్యవహారాలనూ గమనించి యుండడం అవసరం. 17, 18 లో పనులు పడగల మిత్రులను కలుస్తారు. సంఘ కార్యాలు విశ్రాంతినివ్వవు. పేరుప్రతిష్ఠలు హెచ్చుతవి. 17 శుభవార్త.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో వృత్తి ఉద్యమ పరిస్థితులు విశ్రాంతినివ్వవు. స్త్రీలకూ-శిశువులకూ ఆరోగ్యభంగం కలుగుతుంది. 13, 14 లో ఆర్థిక లావాదేవీలు సవరించుకొనగలుగుతారు. సంఘ కార్యాలు జయప్రదంగా యుంటవి. చక్కగా యోచించి వ్యాపారాలూ పెట్టుబడులూ చేయుదురు. 15,16లో ఆప్త సహాయంవల్ల లాభాలు పొంద గలుగుతారు. శుభపుణ్య కార్యాదుల్లో ప్రవేశం కలుగుతుంది. 17, 18 కార్యక్రమంలో నిర్ణయం కలుగదు.

సింహం (మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈ వారంలో 12 ఒక కార్యాన్ని సాధించవానికి విశేష ప్రయత్నం జరపవలసి యుంటుంది. యింతకూ సరవేరదు. 13, 14 లో కండ్లు నుంటలు, శరీరంలో నొప్పులూ, సంఘ వ్యవహారాల్లో తొందరలూ కలుగుతవి. ఉద్యోగ వాకరీల్లో అధికారులను మెప్పించ లేకపోతారు. 15, 16 లో పరిష్కారాలూ నూతనయత్నం లాభకరం. 17, 18 లో ప్రయాణం వ్రాతలూ సాగింతవి.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ వృత్తి ఉద్యమ పరిస్థితులు యింతుమించు గత వారంలోలాగే యుంటవి. 12, 17, 18 లో సుఖ్య పరిష్కారాలూ నూతనయత్నం అనుకూలంగా ముగియకలవు. మొత్తం మీద కోర్టు కచేరీ విచారణ మొదలగు వాటిల్లో జాగ్రత్త అవసరం. 13, 14 లో క్రమతో కూడిన ప్రయాణం చేయుచు, 15, 16 లో సంఘంలో హోదాకు గురికావచ్చు. కొన జాగ్రత్త అవసరం. 17 శుభవార్త.

తుల (చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో 12 వృత్తి ఉద్యమాదుల్లో లోపాలు పలుమారు మనస్సును కేపించకలవు. ఋణాన్ని గురించిన ఆలోచనలు రొక్కువగా యుంటవి. మనస్సునకు విశ్రాంతి అవసరం. 13, 14 లో యత్నకార్యాలు హుషారుగా కలిగి జరుపుతారు. ఫలితంకూడా సంతృప్తికరంగా యుండకలదు. 15, 16 లో పరిష్కారాలూ, నూతనయత్నం లాభించకలవు. 17, 18 లో జాగ్రత్త కలిగికూడా యితరుల విషయమై మిత్రులతో కూడా చర్చించవద్దు. 18 శుభవార్త.

వృశ్చికం (విశాఖ 4 వ పాదం, అనూరాధ జ్యేష్ఠ)

ఈ వారంలో 12 ఆప్తులను కలుస్తారు. శుభ వర్తమానం వింటారు. విందు వినోదాలతో మిత్రులతో సంతోషంగా కాలంగడుస్తుంది. 13, 14 లో యితరులకు చెప్పకోలేని వ్యథ మనస్సునకు కలుగుతుంది. కుటుంబ పరిస్థితులు తిన్నగాయుండవు. అగ్నివల్ల కాని విషపురుగులవల్ల కానీ భయం కలుగవచ్చు. 15, 16 లో పరిష్కారం లాభించకలదు. 17, 18 లో ఉద్యోగ వాకరీల్లో శ్రమఎక్కువ. వ్యాపారంలో సందేహాలు కలుగుతవి. 18 శుభవార్త.

ధనుస్సు (మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 వ పాదం)

ఈ వారంలో 12 ఏ వ్యవహారాలనూ అంటీముట్టకుండ వద్దు. స్వాస్థ్య లేమకు ప్రకూడదకరం, శరీరం బలహీనంగా యుంటుంది. 13, 14 లో మిత్రులతో మంచి ఆలోచనలతో కాలంగడుస్తుంది. పెద్దల అభిమానం సంపాదించ కలుగుతారు. 15, 16 లో ఆర్థికంగా చలామణీ తగ్గుతుంది. ఇరుగు పొరుగుతో కలహాలు కలిగే సూచన లున్నవి. 17, 18 లో స్వాస్థ్యలేమకు పెట్టుబడులూ లాభించకలవు. 18 శుభవార్త.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4 పాదాలు శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదాలు)

ఈ వారంలో గత వారంలో కలిగిన లోపాలు చాలావరకూ సర్దుకొనకలుగుతారు. 12 మీ ఆలోచనల కార్యక్రమంలో యంతకలుగుతారు. వ్యాపార స్వాస్థ్యలేమకు లాభించకలవు. 13, 14 లో ఖర్చుకు మితి యుండదు. అదుపారికి ఆశాభంగం. స్వాస్థ్యలేమలో ఆశాభంగం కలుగుతుంది. 15-16 లో శుభ పుణ్య కార్యాల నిర్విఘ్నంగా సాగవేరుతవి. 17-18 లో కండ్లు నుంటలు. అజీర్తిబాధ.

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో గతవారంలో తగ్గిన ఆరోగ్యం కుదుటబడుతుంది. గత 3 సంవత్సరాల్లో మనస్సును వేధించిన ఆలోచనలు అగపడకుండా పోతవి. 12,17, 18 లో ప్రయాణం, వ్రాతలూ లాభకరంగా యుండగలవు. మనఖ్య మిత్రులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతారు. 13, 14 లో వ్యాపార స్వాస్థ్యలేమకూ పేరాటలూ లాభకరం. 15, 16 లో కుటుంబ ఖర్చులు అస్థులవారి వల్ల తొందరలూ ఎక్కువ.

మీనం (పూర్వాభాద్ర 4 వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో 12 ఆరోగ్యభంగం. ఆశాభంగం. పిత్త వికారంవల్ల బాధ కలుగుతుంది. 13, 14 లో ప్రయాణం. ప్రయత్నాలు సుముఖంగా యుంటవి. మిత్రులు ఆదరాన్ని కల్పిస్తారు. 15, 16 లో పెట్టుబడులూ, వ్రాతలూ లాభించకలవు. 17, 18 లో స్వాస్థ్యలేమకు వదలండి. మొత్తంమీద ఆర్థిక సాంఘిక పరిస్థితులు గత వారంతో కన్నా మేలుగా యుంటవి. 15 శుభవార్త.

హిందీ

దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి సుధ్యను, రాష్ట్రభాష, ప్రవేశక, విశారద, ప్రవీణ పరీక్షలకు పాఠ్య పుస్తకములు ఉచితముగా పూర్తి వివరములకు వ్రాయుడు
హిందీ భవన్, మద్రాసు- 17

B. Sc. ఉపాధ్యాయురాలు కావలెను

ఖిమ్మంమెట్టు, ఆంధ్ర బాలికా ఉన్నతపాఠశాలలో పనిచేయుటకు, అనుభవము గల B Sc ప్యాసయిన ఉపాధ్యాయురాలు కావలెను వివరములు కార్యదర్శిగారికి వ్రాసి జడయవచ్చును.

అమ్మకము

హైదరాబాదులో వాడబడి దిగుమతి చేయబడిన రెండు రస్టన్-హార్సస్లీ హారిజాంటల్ డీజిల్ ఆయిల్ యింజన్లు ఒకటి 22 హెచ్.పి 880 R. P. M, ఎలక్ట్రిక్ లైట్ డైనమో (5 హెచ్.ఇ. లైట్) ఇంకొకటి 5 హెచ్.ఆర్.ఇ. లైట్ 22 హెచ్.పి 845 R. P. M. వర్కింగ్ ప్యాకింగులో స్టాండర్డు ఎక్విప్‌మెంటుతో కంప్లీటుగా వున్నది.

తినిభేరీ, ఖరీదు కుదుర్చుకొనుటకు దినుక వారిని సంప్రదించండి
రైట్ అండ్ కో, ప్లాంట్ అండ్ మెషినరీ సేల్స్ స్పెషలిస్టు అండ్ ఆక్షనీర్సు, 2/27, స్ట్రింగర్సు వీధి, బ్రాడ్వే, మద్రాసు-1

నపుంసకత్వము: నరముల బలహీనతచేతనూ, కామేచ్ఛ దాంపత్య సుఖానందం లేక దుర్భర జీవితంతో కృంగిపోవుచున్నవారికి మాతన దాంపత్య సుఖానందాన్నిస్తుంది. లిమ్‌డా అయిల్ (పైపూతకు మాత్రమే) వృద్ధులు కూడా వాడవచ్చును. చిన్న బుడ్డి రూ 3 8 0, పెద్దది 5-8-0, పోస్టు ఖర్చులు 0-14 0

ది ఫోటో వీజన్స్,
26. వీటు. 4. వి మద్రాసు 1

మీ బిడ్డలు రోగవిముక్తులై ఆరోగ్య వంతులై బలిష్ఠులై మీ కౌవంధము

GRIPELIX గూర్చు గోదరాబిడ్డల దివ్యామృతమగు గ్రైపెలిక్స్ నే విడువక వాడండి మఱువకండి

Mfrs Synthetic Medical Products, Madras 10, Ongole.

Stockists: Standard Drug & Chemicals Co. 131, Nainappa Naick St, Madras

దేవునికి కోపమున్నదని మనము నమ్మట ఎంతమాత్రము ఇష్టములేదు. గాని నమ్మలేనే గాని తన ప్రేమ అనుభవించుటకు వీలులేదు. దేవుడు పరిశుద్ధుడు. సత్యవంతుడు. న్యాయస్థుడు కనుక ప్రతి పాపము మీద కోపము చూపించుట అవసరము. మీరు తండ్రులైతే ఎవ్వడు కోపము లేదా?

The "Roses" Kotagiri (Nilgiris)

ఇపుడు 2-వ వారంజరుగుతున్నది

గొప్ప సంగీతకుయ హాస్య చిత్రము.

సగాయ్
(హిందీ)
నటించినది:
రేహానా, ప్రేంనాథ్
యాకూబ్, గోపీ
సంగీతం: సి రామచంద్ర
ఇపుడు ప్రదర్శింపబడుతున్న మహోజ్వలచిత్రము

మద్రాసు, వెల్లింగ్టన్‌లో

రోజూ 3 ఆటలు: మ. 3-30, సా. 6-30, రా. 9-30 గంటలకు
మొదటి రెండు తరగతులకు ఉదయము 9 గంటలనుండి మధ్యాహ్నము 1 గంటవరకు ముందుగా టిక్కెట్లు కొనుక్కోవచ్చును

విజయకమర్షియల్ బ్యాంక్ లి.

హెడ్ ఆఫీసు:— విజయవాడ

బ్రాంచీలు:- విజయవాడ, గవర్నరుపేట (విజయవాడ) రాజమండ్రి, మంగళగిరి, ఏలూరు, కొవ్వూరు, తణుకు, తెనాలి.

సీజను డిపాజిట్లు

3 మాసములనుంచి 9 మాసములవరకు సీజనుడిపాజిట్లు రు 100/-లు అగాయతు అంగీకరింపబడును. సంవత్సరమునకు రు 100 కి రు 4-0-0 వా॥ వడ్డీ యివ్వబడును. సదరు డిపాజిట్లు ది 31-10-1951 తారీఖు దాటకుండా వుండవలెను. రు 10,000/-లకు అంతకు పై మొత్తములకు ప్రత్యేకవడ్డీ రేట్లు యివ్వబడును.

మ. సూర్యనారాయణ,
మేనేజింగ్ డైరెక్టర్.

పట్టాభిరామ్ & కో,
379, నేతాజీ రోడ్, మద్రాస 1.

పెట్టర్ ఇంజన్లకు కావలసిన అన్ని స్పేరు సామానులు మా చిత్తూరు బ్రాంచి ఆఫీసులోకూడ స్టాకు కలదు!

వివరములకు:
పట్టాభిరామ్ & కో,
చిత్తూరు.

ఫోను 24 టెలిగ్రాంక్ "NECROMANCY"

స్త్రీ సాహసం

వినోబా వారి "స్త్రీ సాహసం" మొన్న 7వ తేదీన న్యూస్రీల్‌లో పత్రికా ప్రతినిధులకు ప్రదర్శింపబడింది. ఈ చిత్రానికి శ్రీ వేదాంతం రాఘవయ్య దర్శకుడు. అంజలీదేవి, నాగేశ్వరరావు, కేలంగి, శివరావు, కె. ఎస్. ఆర్., సూర్యప్రభ మొదలైన ప్రసిద్ధ నటీనటులు ఇందులో పాల్గొన్నారు.

జానపద చిత్రమైనప్పటికీ, స్త్రీ సాహసం చిత్రంలో కొంత కొత్తదనం ఉన్నది. తక్కిన జానపద చిత్రాల కథలవలె ఈ చిత్రంయొక్క కథను జాలరు ముక్కల్లో టూకీగా చెప్పడానికి వీల్లేదు. సంఘటనలతో క్రిక్కిరిసి ఉండటమే కాకుండా, ఈ కథ ముందేమి జరుగుతుందో తెలియనివ్వని మలుపులతో కూడివున్నది. మొదట్లో కథకు ప్రాతిపదిక కల్పించేటప్పుడే ఒక చమత్కారం చేశారు. కథానాయకుడు (నాగేశ్వర్రావు) నాయికను (అంజలిని) కథారంభంలోనే పెళ్లియాడుతూ, మూడు చిక్కుపరతులు పెడతాడు: పుట్టింటిసామ్రాజ్య అత్తింటిసామ్రాజ్య పదవుండా మానేక్య భవనం కట్టించాలని, తనకు తెలియకుండా, పాతివ్రత్యం చెడకుండా సంతానం కలాలనీ, తాను ప్రేమించబోయే పిల్లను తెచ్చి తనకు పె

యస్. యస్. రైల్వే జి. ఐ. పి. లో విలీనం

పూర్వాంగ చర్యలను గురించి అధికారుల సంభాషణలు

హైదరాబాదు, ఆగస్టు 10: దక్షిణ మధ్యరైల్వే బరువాటికి నిజాం స్టేటు రైల్వే పశ్చిమప్రాంత రైల్వే విభాగానికి చెందిన జి. ఐ. పి. రైల్వేలో చేరిపోనున్నది.

ఈ విలీనం విషయమై ఇక్కడి రైల్వే అధికారులతో సంప్రతింపులు సాగించడానికి వచ్చిన జి. ఐ. పి. రైల్వే చీఫ్ ట్రాఫిక్ మేనేజరు యం. జి. అయ్యంగారు ఇవాళ యస్. యస్. రైల్వే జనరల్ మేనేజరు టి. యం. జగతియానీగారిని కలుసుకొని మాట్లాడారు. ఈ విలీనం జరిగే నికరమైన తేదీ మాత్రం ఇంకా నిర్ధారణ కాలేదు. రైల్వేబోర్డు వారు త్వరలోనే ఆ తేదీ ప్రకటిస్తారు.

ప్రాంతీ ప్రయోజనంగా రైల్వేలను పునర్విభజన చేసే ప్రశ్న ఇండియా ప్రభుత్వంవారు ఎత్తినప్పుడు యస్. యస్. రైల్వే ఉద్యోగుల యూనియన్‌వారు సంస్థాన రైల్వేను ఏ ప్రాంతంలోనూ చేర్చకూడదని ప్రతిఘటించిన సంగతి పాఠకులకు తెలిసిన సంగతే.

ఈ పశ్చిమ ప్రాంత రైల్వేకు ప్రధాన కార్యస్థానం బొంబాయిలో వుంటుంది.

త్వరలోనే కళాశాలల్లో దేశభాషల్లో బోధన

తొలిచర్యగా వివిధపాఠ్య గ్రంథాలకు ప్రాంతీయభాషల్లో అనువాదాలు

హైదరాబాదు, ఆగస్టు 10:— చరిత్ర, భూగోళము, సివిక్సు, భౌతిక శాస్త్రము, రసాయనశాస్త్రము, జంతుశాస్త్రము, వృక్షశాస్త్రము మొదలైన వివిధ విషయాలకు సంబంధించిన పుస్తకాలను ఉస్మానియా విశ్వవిద్యాలయం అనువాదశాఖవారు హిందీ, తెలుగు, మరాఠీ, కన్నడభాషల్లో అనువాదం చేయిస్తున్నారని యివాళ తెలిసింది.

కళాశాలల్లో ఇంగ్లీషుకు మారుగా ప్రాంతీయభాషలను బోధనా భాషలుగా చేయడానికి ఇది తొలిచర్య.

ఉత్తరోత్తరా చదువులకు ఇబ్బంది లేకుండా అంతర్జాతీయ పారిభాషిక పదాలను అలాగే ఉపయోగించడానికి విశ్వవిద్యాలయం వారు నిశ్చయించారు.

హిందూపురానికి ఆహార మంత్రి రాక

హిందూపురం, ఆగస్టు 4: ఆహార శాఖ మంత్రి రోజ్ విక్టోరియాగారు నేటి వుదయం బెంగుళూరు నుండి కారులో యిక్కడకువచ్చారు. అంతకుముందే యిక్కడవున్న ఆహారశాఖ కార్యదర్శి సుందరంగారు, జిల్లాకలెక్టరు టి. కె. జాన్సు, సబ్ కలెక్టరు ఎం. జి, పోలీసు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు సూపరింటెండెంటు జి. విజయరంగం గార్లు, తదితర అధికారులు, కళ్లూరిసుబ్బారావు, (ఎం. ఎల్. ఎ) పట్టణకాంగ్రెసు అధ్యక్షుడు కె. ఆర్. సత్యంగార్లు మంత్రి గారికి స్వాగతమిచ్చారు. పెన్న సముద్రపతి ప్రాజెక్టు పనులను పరిశీలించి వచ్చిన తరువాత మంత్రి గారు పేనుమండిరాన్ని చూచి, సాయంకాలం స్థానికోన్నతి పాఠశాలలో ఏర్పాటైన సభకు హాజరైనారు. ఈ10 నాంచి తిగ్గిస్తున్న బియ్యం రేషన్ 2 పౌన్సులను పీలైనంత త్వరలో పునఃపంపిణీ చేయనీ, గోధుమల ధర - తగ్గించనీ కోరుతూ పురపాలక సంఘంవారు తమ విజ్ఞాపన చేసే పందర్భంలో అన్నారు. ఈ కేంద్ర నిర్మాణానికి ప్రభుత్వం మొట్టమొదటి దఫాగా రు 10,16,000లు మంజూరు చేసింది. రి ఏండ్లలోగా యీ వ్యయం రు 15,76,000 వరకూ పెరుగవచ్చు.

రెండేరోజుల్లో 12 మంది అగ్రనాయకుల పట్టివేత

ఆయుధాలూ, మందుసామగ్రీకూడాదొరికాయి

హైదరాబాదు, ఆగస్టు 10: గత రెండు రోజుల్లోనూ పోలీసు వారు హఠాత్తుగా జరిపిన దాడుల మూలంగా హైదరాబాదు నగరం శివార్లలో సుమారు పదమందికి తెలంగాణా కమ్యూనిస్టు అగ్రనాయకులు పట్టుబడిపోయారు. యస్. యం. జహీర్ రత్నయస్. వి. కె. ప్రసాద్ రావు, పాంబు మూర్తి, లింగారెడ్డి మొదలైన వార్లందులో వున్నారు.

సి. ఐ. డి శాఖ తొలూకు నరసింహాచారి, పర్సింగ్‌ప్రసాదుగార్ల సాయకత్వాన నడిచిన ఆదాడుల్లో పోలీసులన్ని ఆయుధాలూ, పోలీసులంతి మందుగుండు సామగ్రీ, బూటీచేసుకొని వచ్చిన శాఖపకు పోలీసులంతి అక్కడి ఎంతోతో కమ్యూనిస్టు సారస్వతమూ కూడా దొరికిపోయింది.

ఈ అరెస్టులతో కల్లోల ప్రాంతాలకు ఆయుధాల చేరవేత ఆగిపోవచ్చునని ఒకశాఖ పోలీసు అధికారి అన్నాడు.

అరెస్టయిన వీరందరూ ప్రస్తుతం రిమాండులో ఉన్నారు. వీరివందరినీ బహుశా ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద డిటెన్షన్‌లో పెడతారు.

గోల్కొండ కోటవద్ద ఇంకొకాయన అరెస్టు

సికింద్రాబాదు, ఆగస్టు 10. మొన్న మంగళవారంనాడు అరెస్టయిన కమ్యూనిస్టునాయకుడు బంకటేశ్వరరావు వద్ద నేరారోపణకు చాలిన చాలా సాక్ష్యాధారములూ, కొన్ని రహస్య పత్రాలూ పోలీసువారికి దొరికాయి.

ఆయన కేసుల్ని గురించిన వర్తమానం తెలియంగానే పోలీసువారు హైదరాబాదుకు సుమారు 8 మైళ్ళ దూరాన ఉన్న గోలకొండ కోటపరిసరంలో మకాయించిన ముట్టడించి ఆకమ్యూనిస్టు నాయకుణ్ణి అనుచరుణ్ణి పట్టివేశారు. కిమ్మనకుండా ఆయన పట్టుపడిపోయాడు.

ఆయనవద్ద కొన్ని ఆయుధాలూ, కొంతమందు పాత్రికి కూడా దొరికాయిగాని అని అట్టే అంత చెప్పకోదగినవి కావు.

కోర్టుమీద కాశింరజ్వీ విశ్వాస రాహిత్యం

విచారణ ఆపిపెట్టండని అభ్యర్థన

సికింద్రాబాదు, ఆగస్టు 11: కత కోర్టులో వాటు విశ్వాసం లేదు. ఈ కేసును ఇక్కడినుంచి యింకొక కోర్టుకు మార్చమని హైకోర్టును కోరదలచుకున్నాను. కాబట్టి అందుకు తగిన వ్యవధికై కేసు వాయిదా కోరుతున్నాను. కొంతకాలం ఈ విచారణ ఆపి పెట్టండి" అని మాజీ మంత్రుల కేసులో ముద్దాయియైన విద్యార్థి కాశింరజ్వీ ప్రత్యేక న్యాయమూర్తి యస్. కుమరయ్యగారికి ఇవాళ విజ్ఞప్తి చేసుకొన్నాడు.

నిజాం ప్రభువుమనూడా ఈకేసులో ఒక ముద్దాయిగా చేర్చమని నిందితుల్లో ఒకరిమీద పెట్టుకొనినఅర్జీని విచారించడానికిగాను స్పెషల్ కోర్టు ఇవాళ ఉదయం సమావేశమైనప్పుడు ఈ సంగతి జరిగింది.

"ఇదివరకు తెలుపుతామని వాగ్దానం చేసిన వివరాలనుకూడా ముద్దాయిలకు తెలుపకుండానే కేసును సాగించుకొని పోతున్న ఈ కోర్టులో సవ్యమైన, సకారణమైన విచారణ జరుగుతుందనే నమ్మకంనాకు బొత్తిగా పోయింది. పైగా కోర్టువారు కొద్దిరోజులుగా ప్రాసిక్యూషన్‌వైపు మొగ్గు చూపుతూ, ముద్దాయిలపట్ల కాఠిన్యం ప్రదర్శిస్తున్నారు. కాబట్టి ఇక్కడనుంచి యీ కేసును ఇంకొక కోర్టుకు మార్చమని హైకోర్టును కోరదలచుకొన్నాను"నని రజ్వీ అన్నాడు.

ప్రత్యేక న్యాయమూర్తి ఆయన కోరికకు వల్లెయంటూ కేసును 25-వ తేదీకి వాయిదా వేశారు.

బద్వేలులో తారురోడ్లు

స్థానిక సంస్థల శాఖాధికారి అనుమతి

బద్వేలు, ఆగస్టు 7: స్థానిక సంస్థల శాఖాధికారి టి. ప్రభాకరరావు నాయుడుగారు గత శనివారంనాడుతమ పూరి పంచాయతీ బోర్డు కార్యాలయాన్ని తనిఖీచేయవచ్చారు. ఇంతవరకు రు. 25/-లు మాత్రమే నెలవారీ జీతం పొందుతున్న పాకీవారికి రు. 30/-లు యిస్తున్నీ, ఈ పూరిలో తారురోడ్డులు, బస్సుస్టాండుపక్క ప్రయాణీకుల కొరకు వర్తకాలు కెడ్డలు నేయించుమని జిల్లా పంచాయతీ ఆఫీసరును కోరారు యీ పూరి పంచాయతీబోర్డుకు సూతనభవనం కట్టించేందుకు అనుమతించారు. స్థానికోన్నతి పాఠశాలభవనం నిర్మాణం త్వరితగతిని పూర్తి చేయించటంలో పౌరప్రముఖులు శ్రద్ధ తీసుకోవలసిందిగా కోరారు. ప్రభాకరరావు నాయుడుగారి గౌరవార్థం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఎన్. సెంచలయ్య, పంచాయతీబోర్డు అధ్యక్షుడు జి. వెంకటరాజు, బొమ్మిరెడ్డి ప్రభృతులు విందు చేశారు.

తుప్పు పైనా, కొత్తపైనా తప్పు తప్పే

లైసెన్సు లేకుండా ఆయుధాలు ఉంచుకున్నందుకు శిక్ష

హైదరాబాదు, ఆగస్టు 10: కొత్తవి శుభ్రమైనవి ఉంచుకొంటే ఎంతతప్పో తుప్పుపట్టిన ఆయుధాలుఉంచుకున్నా అంతే తప్పు అంటూ హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచువారు ప్రభుత్వంవారు పెట్టుకొన్న దరఖాస్తుమీద యీ మధ్యనే ఒక మోటారు మెకానికుకు వెయ్యిరూపాయలు జుల్మానా వేశారు. జుల్మానా చెల్లించనిపక్షంలో మూడు నెలలు కఠిన శిక్ష అనుభవించాలన్నారు.

లైసెన్సు లేకుండా ఒక స్టెన్ తుపాకీ, ఒక రైఫిలూ, ఒక పాతరకం తినదగ్గర పెట్టుకొన్నాడని ఇతనిపైన నేర మారోపణ పబడింది. అని అక్కరకు వచ్చేవి కొనని, తుప్పుపట్టిపోయిన బాపతివీ, పైగా అని అసలు తనవి కావనేశాడనీ, ఇదో మళ్లీవచ్చి తీసుకుపోతానని ఎవరో ఒకస్నేహితుడు తన దగ్గర పెట్టిపోయాడనీ, మళ్ళీ అతడు అన్న ప్రకారం రాకపోలేదనీ, దరిమిలాను పాకిస్తానుకే వెళ్ళిపోయాడనీ యాకూబ్‌బాబీ వాదించాడు.

యీ కేసును మొదట్లో విచారణ చేసిన ఛీఫ్ సిటీ మేజిస్ట్రేటు లైసెన్సు లేకుండా ఆయుధాలు ఉంచుకున్న నేరానికి ముద్దాయికి మూడు నెలలు కఠినశిక్షా, 3 వందల రూపాయల జరిమానా విధించారు. అందుమీదట అప్రీలేటు కోర్టుకు అప్పీలు చేసుకోగా వారు 4 వందల రూపాయల జుల్మానా విధించారు. ఆ జుల్మానా చాలదనీ, దాన్ని పెంచవలసిందనీ ప్రభుత్వంవారు హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచికి రివిజన్ దరఖాస్తు పెట్టుకొన్నారు. దానిపై డివిజన్ బెంచివారి తీర్పిది.

తెలంగాణా శాంతి భద్రతల రక్షణ ఖర్చు

హైద్రాబాదుకు కేంద్రప్రభుత్వ ధనసహాయం

హైదరాబాదు, ఆగస్టు 10: తెలంగాణాలోని కల్లోల ప్రాంతాల్లో శాంతి భద్రతలను కాపాడడానికి సుమారు 40 లక్షల రూపాయలూ, ఆ ప్రాంతంలో రక్షణాదీ సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి మరి 30 లక్షల రూపాయలూ హైదరాబాదు ప్రభుత్వానికి ఇవ్వడానికి ఇండియా ప్రభుత్వం ఒప్పుకొన్నట్లు తెలిసింది.

సాయం వచ్చిన పోలీసు దళాలు

స్వస్థానాలకు పంపివేయడానికి నిశ్చయం

సికిందరాబాదు, ఆగస్టు 10: తెలంగాణా కల్లోలాల నివారణలో తోడుపడడానికై ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన పోలీసు దళాలను 1952 ఆఖరులోగా స్వస్థానాలకు పంపివేయడానికి హైదరాబాదు ప్రభుత్వం నిశ్చయించింది.

అలాగైతే, ఈ పల్లె పౌర్యోద్యోగాల స్థానాలను భర్తీ చేయడానికై తిలా వెయ్యిమందితో కూడిన మూడు సాయుధ పోలీసుల పటాళాలను హైదరాబాదు ప్రభుత్వంవారు ఏర్పాటు చేయనున్నారు. వాటికి మనుషులను చేర్చుకోవడం అప్పుడే ప్రారంభం కూడా అయింది.

రాష్ట్రం కావాలనటం ఉద్యోగాలకోసం కాదు

కడపలో స్వామీసీతారాంగారి ఆంధ్రరాష్ట్ర ప్రబోధం

కడప, ఆగస్టు 9: "భాషా రాష్ట్రోద్యమం ఉద్యోగాలకోసం, యితర భాషల వారిపై పగలు సాధించటంకోసం ఏర్పడిందేమోనని కేంద్ర ప్రభుత్వం అనుమానిస్తున్నట్లున్నది. అది ఎన్నటికీనిజం కాదు గ్రామస్వరాజ్యం ఉపాదిగా విశేంద్రీకృతమైన స్వరాజ్య పరిపాలనమే గాంధీగారు కన్నకల. ఆశలకు స్థిరమయిన రూపాన్ని ఆపాదించటానికి భాషాప్రయుక్త రాష్ట్రోద్యమం ఉద్భవించింది." అని స్వామీసీతారాం నిన్న సాయంకాలం పోస్టాఫీసు మైదానంలో గాంధీ పల్లె పౌరభద్రరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో వుద్ఘాటించారు. ఈ వుద్యమానికి జనసామాన్యం ఎన్నటికీ అడ్డు చెప్పదనీ, అవరోధం కల్పించే వారంతా స్వార్థప్రయోజనాలకు బానిసలే వారేనని చెప్పారు. 16 తేదీన ప్రాయోపవేశం చాగలమర్రిలో కానీ, మహానందిలో కానీ ప్రారంభం కావచ్చునని అన్నారు. స్వామి సీతారాం అంతకుముందు తిమ్మబృందంతో యీ జిల్లాలోని ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, యర్రగుంట్ల, కమలాపురం వగైరా గ్రామాలలో శాస్త్రి ప్రబోధం చేసివచ్చారు. స్వ. వి.

ఆంధ్రరాష్ట్ర సంపాదన

అంధ్రానంద యాత్ర ఉద్దేశ్యం

స్వామి సీతారాంగారి ప్రసంగం

ముదరాసు, ఆగస్టు 11: "మా దేశభక్తాగ్రేసరుడు స్వర్గారోహణ మొనర్చిన పుణ్యాలోహణము రెండేళ్లు నిండకముందే సత్వరఆంధ్రరాష్ట్ర స్థాపన చేయాలనే ఉద్దేశ్యమును భారతిసర్కారు అసందిగ్ధముగా ప్రకటించ కపోవనీ, ఆ స్థాపనకు అవసరమగు తతంగము జరుపుటకు తగినప్రయత్నాలు ఆరంభించవలెననియు, ఆంధ్రరాష్ట్ర స్థాపనకు అవాంతరములుగా చూపబడినవిషయములు లన్నిటిని త్రోడీకరించి పరాశాంతములను తేల్చుటకు ఒక ఉద్యోగిని నియమించి వారు తేల్చే పరాశాంతముల పై ఆర్థికాధిపత్యములను పరిష్కరించుటకు ప్రసిద్ధనర్మతత్తను పంచాయితీ పాలుగ నియమించి వలెననియు, ఈ పనులన్నీ ఆగస్టు 15 లోపల జరిపి, గాంధీజీజన్మదినం అక్టోబరు 2-వ రాష్ట్రమును స్థాపించాలని" స్వామి సీతారాంగారు నిన్న సాయంత్రం గోళకేశలులలో జరిగిన పౌరసభలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏమాత్రం విలంబనం జరిగినా ఏ రూపం పాలుస్తుందో చెప్పజాలనని కూడా స్వామీజీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సభకు కె. కర్నలు శ్రీ టి. శంకరశాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ రాజా నరసింహారావుగారి ప్రార్థనాంతరం శ్రీ నేతి బలభద్రగారు ప్రసంగిస్తూ సత్యోదయ సిద్ధాంతి మునకు ఆంధ్రరాష్ట్ర ఉద్యమమునకు గల సంబంధము తెలిపి, సత్యోదయ సిద్ధాంతము మీద రాజ్యంఏలుతూ ఉండిన భాషాప్రయుక్త రాష్ట్రాలకు ఈ అవస్థ పట్టేదికాదన్నారు గాంధీగారి మాటలను త్రోసిపుచ్చిన పోటల్లా కక్షం చిక్కులుపాలు అవుతూనే వుండనిపూడా వారన్నారు. స్వామి సీతారాంగారు కోరిన ప్రకారం మూడు రాష్ట్రం ఇవ్వాలని కేంద్ర సర్కారును కోరాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

శ్రీ వి. రామ్. శాస్త్రిగారు మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ ప్రజాస్వామ్యవాది అనియు, ప్రజాభిప్రాయమునువారు కాదనరనీ, సెప్రూ దలచుకుంటే రాష్ట్రనిర్మాణం ఏమంత కష్టవిషయం కాదని అన్నారు. ఎవరు కాదన్నా స్వరాజ్యం ఎట్లా వచ్చిందో రాష్ట్రంకూడా అలానే ఏర్పడి తీరుతుందనీ, ఎవరూ దానిని అడ్డలేరని శాస్త్రిగారు చెప్పారు.

స్వామి సీతారాం ప్రసంగిస్తూ, ఆంధ్రోద్యమము ప్రారంభమైన నాటి నుండి నేటివరకు సవిస్తరంగా తెలియజేశారు. జూన్ 16 తేదీన సాయంకాలం ఈ విషయమై లేఖ వ్రాశామనీ అందుగో ఆగస్టు 15 లోగా ఉచితచర్యలు జరుగనిచో 16 తేదీనుండి సత్యాగ్రహం చేయ దలచినట్లు వ్రాసినామని చెప్పి అది దీర్ఘోపవాసపూర్వక ప్రాయోపవేశమౌ మరి రూపము దాల్చునో చెప్పలేమని ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లు తెలియజేశారు.

ఇంతవరకు దానిపై సమాధానం రాలేదంటూ స్వామీజీ ఇల్లాఅన్నారు: ఈ సమస్య పరిష్కారం కాలేదనే చెప్పకతప్పదు. పార్లమెంటు స్పీకరు రిపబ్లిక్ అధ్యక్షుని వద్దనుంచి జవాబులు వచ్చాయి ఉత్తరాలు ఎట్లా వున్నా ఒక్కఅంశంమాత్రం చెప్పగలను. నేటివరకు ఈ సమస్య పరిష్కారమగుచవలు కనబడలేదు. అయిదు రోజులు గడువువుంది. 16 తేదీన ఏకోన్మత్త కార్యక్రమము జరిగి తీరవలసిందే ఇవ్వాళే ఉదయం ముఖ్యమంత్రిని కలుసుకున్నాను. వారికి జాతీయ జరిగిన సంభాషణను (వారికీకూడా ఇచ్చాను. అల్లాబట్టి 2 లోపల ఆంధ్ర రాష్ట్రం ఏర్పడునట్లు చూడమని చెప్పాను. ఈ సందర్భంలో కొంతమంది ప్రభుత్వోద్యోగులు మానుటకు, పన్నుల నిరాకరణకు, కరెన్సీ నిరాకరణకు సిద్ధపడుతున్నట్లు వారికి తెలియజేశాను. ఈ విషయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియ జేయటం నాదిధి' ముఖ్య మంత్రిగారు మేము చేయగలిగిందంతా చేశామనీ, ఇంకా చేయగలిగింది ఏమీ లేదనీ సమాధానమిచ్చారు. ఈవిషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. ఈ ప్రభుత్వం తానుచేయతగ్గ కృషి చేయుటకు సంసిద్ధంగా వున్నట్లు మనము అనుకోవచ్చు. ఇక కేంద్రసర్కారు పూనుకోవలసివుంది. ప్రాయోపవేశం చేసే రాష్ట్రాలు ఏర్పడితే పెద్ద మార్పు ఏమీవుండదు. ఇప్పుడు 8 రాష్ట్రాలు 6 రాష్ట్రాలు అవుతాయి. ఒక్క రాష్ట్రం అదనంగా ఏర్పడితే చిక్కులన్నీ తీరిపోతాయి. ఆంధ్ర రాష్ట్రం గూర్చిన రికార్డు యావత్తూ తయారైవుంది. పంచాయతీదారులు పెట్టే కొద్దిరోజుల్లో పరిష్కారమైపోతుంది. పండిట్ నెహ్రూ తిలమపం చేసే 80 రోజులు కాదు గజాయూడు రోజుల్లో ఏర్పాటు చేయవచ్చు. ఇటీవల రాజ్యాంగాన్నే రోజుల్లో పరిశీలించి పారేసారు. ఇప్పుడువయస్సు వచ్చిన వారందరికీ ఓటు అధికారం వచ్చింది. ఓటు అంటే రాజ్యాధికారం సంక్రమించింది యథా ప్రకారధారాలా అనే రోజులివి. ప్రజలపక్షమున ఎవరూ కాదనలేరు. అందులో సుమారు 50 ఏళ్ళనుండి జరుగుతూ వున్న ఈ విషయాన్ని నిరాకరించుటకు వీలు లేదు. కొంతమంది వ్యక్తి లేకగా వున్నారంటారు. కాని 80 కోట్ల జనంలో సుమారు 8 లక్షల మంది త్యాగంవల్ల స్వరాజ్యం వచ్చింది. అలాంటి అవకాశాలందరికీ వుందని అన్నారు.

శ్రీభాగవతుల లక్ష్మీనారాయణగారు దేశం యిప్పుడు క్లిష్ట పరిస్థితుల్లో వున్నందున స్వామీజీ తాను తలపెట్టిన కఠోరదీక్షను కొంత కాలంపాటు వాయిదా వేయాలని కోరుతూ ఒక తీర్మానమును ప్రతిపాదించారు. సభాధ్యక్షుడు ఆ తీర్మానం త్రోసివేశారు.

తర్వాత "నేడిచట సమావేశమైన ముదరాసు పౌరులు సత్వరంగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలని కోరుతున్నారు' అని శ్రీ ఎస్. వి. రంగాచార్యులు గారు ప్రతిపాదించిన తీర్మానము అంగీకరించబడింది.

శ్రీ వెంకటాచలం గారు కూడా స్వామీజీ తమ నిర్ణయమును కొంతకాలం వరకు వాయిదా వేసుకోవాలని అన్నారు.

అధ్యక్షుడు శ్రీ శంకరశాస్త్రిగారు సభను ముగింపుచేస్తూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలనే కోరికలో నే ముదరాసు చేరిన ఆంధ్రరాష్ట్రం అనేది నిర్వివాదాంశమని అన్నారు.

ఎన్. జి. రంగాగారి ప్రకటన

నెల్లూరు, ఆగస్టు 7: ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర అవతరణార్థం స్వామి సీతారాంగారు చేయబోయే ప్రాయోపవేశాన్ని పురస్కరించుకొని ఎన్. జి. రంగాగారు దినపత్రికలకు ప్రకటన చేశారు.

"గాంధీజీ అనుచరులలో ముఖ్యుడైన స్వామి సీతారాంగారు ప్రాయోపవేశం పూనితే ఆంధ్రాభిమానులందరూ ఆందోళనపడకమానరు. స్వామీజీగారు తొందరపడి యీ చర్యకు దిగలేదు. చాలకాలం క్రితమే వారు తమ ఈ నిర్ణయాన్ని తెలిపివున్నారు. దేశభక్త కొండా వెంకటప్పయ్యగారి నిర్యాణకాలంలో వారి యిష్టపడిన స్వరాష్ట్రాన్ని ఒక్క ఏడాదిలోగా పొందిస్తానని స్వామీజీ ఆజ్ఞాపించారు. భారత ప్రధాని నెహ్రూగారుమాత్రం, తాము, తమ ప్రభుత్వం, ఇతర కాంగ్రెసువాయకులు బాధ్యతగా చేసిన భాషాధారక రాష్ట్రనిర్మాణం- అందులోనూ ముఖ్యంగాఆంధ్రరాష్ట్ర నిర్మాణం - విషయం వచ్చినప్పుడల్లా దేశానికి వచ్చిపడ్డ ఏదో ఒక సమస్యను రూపిస్తూ, యిప్పుడు కాదంటూనే వున్నారు. ఏ సమస్యా లేకుండా నెహ్రూగారు ఆంధ్రరాష్ట్రం ఇచ్చేందుకు సంసిద్ధంగా వుండగల తరుణం యెప్పటికైనా వస్తుందా? ఈ లోగా మాత్రం ఆంధ్రులు ఒకదాని తరువాత మరొకదాని విషయంలో నిరాశలపాలు అవుతూనే వున్నారు. కృష్ణా-పెన్నారు ప్రాజెక్టు నిర్మాణానికి గానూ కృష్ణానది నీటిని ఆంధ్రజిల్లాలకు దూరంగా, మద్రాసు ప్రాంతంలోని ఏ రెండు మూడు జిల్లాల బాగుకోసమో పట్టుకుపోవటం, ఆంధ్రులకూ యిటీవల జరిగిన అన్యాయం. ప్రభుత్వం కృష్ణా రివర్యాయర్ ప్రాజెక్టును పూర్తిగా విస్మరించటం అంతకంటే అన్యాయం.

ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పరచటానికి గాను, ప్రాథమిక చర్యలన్నీ ఎలాగూ పూర్తి అయి వున్నాయి కాబట్టి, భారత ప్రధాని యికపై చేయవలసిందల్లా విభజనసంఘ నివేదికలపై అంతిమ నిర్ణయాలు చేయటం. నెహ్రూగారు యిది పాటించి ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టగలరని ఆశిస్తున్నాను."

కాళేశ్వర రావుగారికి నిజలింగప్ప లేఖ

విజయవాడ, ఆగస్టు 8: జనరల్ ఎన్నికలకు పూర్వమే ఆంధ్ర కర్ణాటక రాష్ట్రములను ఏర్పరుచమని కోరుతూ విశాలాంధ్ర మహాసభ అధ్యక్షుడు అయ్యదేవర కాళేశ్వరరావు ఎం.ఎల్.ఎ. గారు కాంగ్రెసు అధ్యక్షునికి యీ 1న ఒక లేఖవ్రాశారు. వీరాలేఖలో సూచించిన మార్గాలతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు, పార్లమెంటు, వర్కింగ్, కమిటీల సభ్యుడు అయిన ఎస్. నిజలింగప్పగారు కాళేశ్వరరావుగారికి యీ రీవ ఒక లేఖ వ్రాశారు. ఈ విషయం తాము వర్కింగ్ కమిటీలో పూర్తిగా చర్చిస్తామని కూడా స్పష్టంచేశారు.

సౌగాకు సుంకం వసూలు

వ్యాపారస్థుల సమాలోచన

బొంబాయి, ఆగస్టు 10: పొగాకుపై ఎక్కువ సుంకం కేట్లను నిర్ణయిస్తూ భారత ప్రభుత్వం కింటి బడ్జెట్ ను ఆమోదించటానికి కొంత కాలం ముందుగా, ప్రతిపాదించి వున్నది. తర్వాత బడ్జెట్‌లో ఆరట్లు ఆమోదించబడినవి. ప్రభుత్వం ఆ కొత్త రేట్లతో తాము మొదట సూచించిన లేదనుంచే వసూలుచేస్తున్నది. బడ్జెట్ ఆమోదించబడిన తర్వాతనుంచే కొత్తరేట్లు వసూలుచేయాలి కాని, దానికి ముందరికాలంలో వసూలుచేయరాదని వాణిజ్య వర్గాలు భావిస్తున్నాయి.

అయందరి కాలానికి కొత్తరేట్లను వసూలుచేయకుండా ప్రభుత్వాన్ని నిరోధించే మార్గాలను అన్వేషించే నిమిత్తం దేశంలో అన్ని భాగాలనుంచీ పొగాకు వ్యాపారస్థుల ప్రతినిధులు ఇక్కడ సమావేశం అవుతున్నారు. ఈ వసూలు అన్యాయమని దేశమంతటా ఆందోళన జరుగుతున్నది. మధ్య ప్రదేశ్ నంటి హోట్ల, అట్లా సుంకం వసూలుచేయకుండా వ్యాయస్థానాలనుంచి 'స్టే ఆర్డర్లు'ను కూడా వ్యాపారస్థులు తెచ్చుకున్నారు.

తూర్పు గోదావరి జిల్లా ప్రజా పార్టీ అడ్‌హాక్ కమిటీలు

కాకినాడ, ఆగస్టు 8: ఈ నెల 6 వ తేదీన ఇచ్చటి కాకాయమ్మగారి హాలులో తూర్పు గోదావరి జిల్లాప్రజాపార్టీవారు సమావేశమై జిల్లా తాలూకాల అడ్‌హాక్ కమిటీలను ఏర్పరచుకొన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతములనుంచి సుమారు నూరుమంది కార్యకర్తలు యీ సమావేశమునకు హాజరైనారు. (స్వ. వి.)

ఆహార విరాళం

అనంతపురం, ఆగస్టు 7: ఆహార శాఖ మంత్రిగారి విన్నపాన్ని మన్నించి నీలకంఠపురం గ్రామస్థుడు శ్రీ రామిరెడ్డిగారు తమ ఆహారంలో కొంతి మిగిల్చి 8 పల్లాలబద్దు జిల్లా కలెక్టరుగారి వద్ద చేసినట్లు తెలిసింది. ఇలాగే మరి కొందరుకూడా పొదుపు చేసిన ఆహారధాన్యాలను విరాళాలుగా యిచ్చారు. (స్వ. వి.)

చంద్రాస్టూడియో దరఖాస్తు

ముదరాసు, ఆగస్టు 8: లైసెన్సును పునరుద్ధరించునట్లు, కొత్తగ లైసెన్సు ఇచ్చునట్లు కార్పరేషన్‌కు పుత్తర్వు ఇప్పించ గోరుతూ చంద్రా ఆర్టుస్టూడియో వాళ్ళు దరఖాస్తు చేసుకున్న అర్జీని జ్యాకృష్ణస్వామి నాయుడుగారు నిన్న కొట్టివేశారు.

చంద్రాస్టూడియో 1946-47-47-48ల లో కార్పరేషన్, ఇతర లైసెన్సులను పొంది పనుపుతున్నారు. 48-49లో లైసెన్సును పునరుద్ధరించ గోరుతూ కంపెనీ దరఖాస్తు చేసుకోగా కమిషనర్ నిరాకరించారు. కార్పరేషన్ ఆరోగ్యస్థాయి సంఘం కొన్ని పరతులతో తాత్కాలికంగా లైసెన్సు ఇచ్చింది. కార్పరేషన్ కళ్ళన్నీ స్థాయిసంఘ తీర్మానము మీద పడ్డు చేసింది. అందుమీద హైకోర్టులో ఈ అర్జీ పెట్టుకోగా మదరాసు మునిసిపాలిటీలచట్టంలోని లైసెన్సు ఇచ్చుటకు సంబంధించిన పరతులదృష్ట్యా కోర్టు జోక్యం చేసుకొన వలసిన అవసరం లేదని చెప్పి న్యాయమూర్తి అర్జీని కొట్టివేశారు.

ఫెడరేషన్ నిర్ణయంపై యస్. యస్. ఆర్. యూనియన్ విమర్శ

హైదరాబాదు, ఆగస్టు 10: ఫెడరేషన్ కార్యాచరణ సమితివారి నిన్నటి నిర్ణయాలుపారంగా, తాము ఈ దినం ఇవ్వదలచుకొని యుండిన సమ్మె నోటీసును మరొకనాటికి వాయిదావేస్తూ యస్. యస్. ఆర్. యూనియన్ సమ్మె సంఘంవారు ఇవాళజరిగిన అత్యవసర సమావేశంలో తీర్మానించారు.

యూనియన్ కార్యదర్శి మల్లికార్జునరావు గారికి ఈ దినమే బొంబాయినుండి తంతి వచ్చింది- నోటీసు ఇవ్వవద్దని, ఇవాళ మధ్యాహ్నం 12½ కు నోటీసు ఇవ్వడానికి ఇదివరలో నిశ్చయించుకొని వుండినారు.

జనరల్ కౌన్సిలును అడగకుండా చేయకుండా సమ్మె వాయిదా వేయడానికి కార్యాచరణ సమితికి అధికారం లేదని, ఇప్పుడైనా జనరల్ కౌన్సిలును పిలవనే సమావేశపరచి పరిస్థితిని పరిశీలించడం మంచిదనీ ఈ ఉదయం సభలో సభవారు పల్లడించారు.

ఒరిస్సా కొత్త రాజధాని

హైదరాబాదు, ఆగస్టు 9: భువనేశ్వరంలో ఒరిస్సా కొత్త రాజధాని నిర్మాణం 1952 ఆఖరులోపల పూర్తి అవుతుందనీ, దానికి సుమారు 6 కోట్ల రూపాయలు ఖర్చవుతుందనీ, అందజాబేయబడిందని వి. వి. మీనన్‌గారు ఇవాళ ఇక్కడ ఒక గోష్ఠిలో పల్లడించారు. ఒరిస్సా ముఖ్యమంత్రి నవకృష్ణ చౌదరిగారు చాలా నిజాయితీ అయిన వ్యక్తిఅనీ, గొప్ప నైతిక స్థైర్యంగలవాడనీ, అటువంటి మహనీయుని ఆధిపత్యాన ఒరిస్సారాష్ట్రం మహాబాగా రాణించగలదనీ మీనన్ గారు ప్రశంసించారు.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 11.

బంగారం-పెండి నేడుమధ్యాహ్నం 1 గంటకు నవకరు 1-8 ఎక్కువరొక్కు పెల్పుటాక్సుతోసహా రు. 78.4.0 పెల్లబంగార

ఆంధ్రారహాట్
ఆంధ్ర ఇండస్ట్రియల్ సిండికేట్ LTD.
ICI-15. విజయవాడ.1 P.Arts.

గర్భిణి స్త్రీలు

సుఖప్రసవమునకు, ఆరోగ్య సంతానము కలుగుటకు "అమృత సంజీవిని మాత్రలు" పేరుపొంది నది. వేదిళ్లు, విరేచనము, నిస్సత్తువ తగ్గిస్తుంది. అన్నము హితవు చేస్తుంది.

చంటిపిల్లల

విరేచన & స్ప్లీనము వ్యాధులు, అజీర్ణములకు "ఉదరాంతకి" తగ్గిస్తుంది. అంతేకాదు - కష్టంగా కాన్పితో విరేచనమగుట, అజీర్ణం, పాలుకక్కుట, కడుపుబ్బు తగ్గించి ఆరోగ్యం కలుగజేస్తుంది.

శ్రీ భుజంగరావైద్యశాల,
కాళ్లకేరు-తూర్పు గోదావరి.

ఆయుర్వేదాచార్య
శిష్ట్లా సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
సిద్ధముక రధ్వజ తులం 1-కి రు 60-0-0
పూర్ణచంద్రోదయం రు 20-0-0
పై ఔషధములకు బంగారు భాగము విడిగా యివ్వబడును.
క్యాటలాగు ఉచితము.
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం,
బ్రాంచ్ షాపు :: గుంటూరు.

పాలసుగంధి లేహ్యం

మహామేహములు మేహవికారము, మచ్చలు, కురుపులు, చర్మవ్యాధులు, మధుమేహము, కీళ్లనొప్పులు మొదలగు వ్యాధులను అరికట్టుటలో అద్భుతమైనది. 2 డబ్బీలు కలిగిన 20 తులముల డబ్బీ రు. 2-0-0; పోస్టేజి ప్రత్యేకము.
పి.సి.వి. అండ్ కంపెనీ, ఆయుర్వేద మహాలయం, పెరిదేపి. (నెల్లూరు జిల్లా.)

నిలిచిపోయిన బహిష్టు

ఏ కారణంవల్ల బహిష్టు నిలిచిపోయినా రితుదైన వల్ల తిరిగి వచ్చవచ్చుతుంది. తప్పక 24 గంటల్లో గుణ మిచ్చును. గ్యారంటీ రు 5/-లు. వి.పి. రు 1/- పోస్టేజీ అదనం రు 20/- వి.పి. రు 1-8-0

బలవర్ధిని

"శుక్రరాజ్" వరమల బలమునకు శ్రేష్ఠమైనది శాశ్వతంగా అమోఘమైనగుణ మిచ్చును గ్యారంటీ. రు 5/- వి.పి రు 1/-
BHARATI OUSHADHALAYA
126-2 Hazra Road Calcutta 26 (A.P.M)
స్టాకిస్టులు: మిల్లర్ & మిల్లర్,
157, బ్రాడ్వే, మద్రాసు.

బంగారం ఉచితం

మా అమెరికన్ మ్యాగోలా వ్యాప్తివరకలవానికి 4 డైమండ్‌కలర్ గాజులు. కొత్తరకమైనవి ఒక పెద్దగోలను, ఒక జత వెండిపోగులు, రెండు బొంబాయి స్టాంపు సేలిపుంగరాలు ఇలగు తులాల మ్యాగోల్డుగల కాంపిల్‌పెట్టె ఉచితంగా యివ్వబడినవి. విశ్వయించుకున్నామ ఉచితపు మ్యాగోలను కాంపిల్‌పెట్టెను వేడి ప్రాయండి. ఈ మంచి తరుణం పోగొట్టుకొనకుండుటకు వెంటనే తత్వరపడండి
IMPERIAL CORPORATION, (A P.M.)
Halka No. 22, Amritsar.

ధనము కావలెనా ?
వెలకు రు. 250/-లు. అరువుమీద కు తు రు లు యివ్వ బ డు ను. వెంటనే వ్రాయండి.
MIDLAND TRADING Co. Ltd.
P. Box 16605, Calcutta-4.

గవోక్వెల్
ఉన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

గ్రామహామాయందు తిరుగులేనిరామబాణం
శ్వాస-ఉక్కనతివరకు ప్రాణరక్షణ పీసా 1-కి రు 10/-లు. ఖర్చులు వేరు

తెలుగుమందుడిపో రిజిస్టర్డు
కొత్తపేట, తూర్పు గోదావరి

కాశ్మీర్
అన్నిదగ్గులకు అమోఘమైనది
గిరిజా & కో, రాజమండ్రి

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, Madras.

క్రీడారంగం

బొంబాయి టేబుల్ టెన్నిస్

బొంబాయి, ఆగస్టు 10: బొంబాయి రాష్ట్ర టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్పునందు నేడు జరిగిన ఆటల ఫలితాలిట్లున్నవి: స్త్రీలు: సింగిల్సు పైనలు నందు మిసెస్ విజయ రాజగోపాలన్, మిసెస్ గూల్ జాసిర్ వాలాను ఓడించెను. పురుషులు సింగిల్సు సెమీ పైనల్సు నందు యు. ఎం. చంద్రాజా, ఎం. వి. ఎస్. విఠల్ సు కె. జయంత్, ఎస్. కె. ఠాకర్ సెను ఓడించాడు. పురుషులు డబుల్సు సెమీ పైనల్సునందు ఎం. వి. ఎస్. విఠల్, డి. హెచ్. కపాడియాలు డి. పి. పంపత్, పోలీప్రసాద్‌లను; యు. ఎం. చంద్రాజా, డి. పి. పోనయ్యలు కె. జంత్, ఓంప్రకాష్‌లను ఓడించారు. నేడు ఆదివారంనాడు స్త్రీలు డబుల్సు పైనలునందు మిసెస్ విజయ రాజగోపాలన్, రూబీ పతారావాలాలు, గూల్ జాసిర్ వాలా, ఎనిడ్ బొకారాలను ఓడించారు. మిక్స్‌డ్ డబుల్సు సెమీ పైనల్సు నందు యు. ఎం. చంద్రాజా, మిసెస్ విజయ రాజగోపాలన్‌లు. ఓడియ్యార్, ఎనిడ్ బొకారాలను ఓడించారు. డి. పి. పంపత్, ఆర్. పతారావాలాలు, కె. జయంత్ గూల్ జాసిర్‌వాలాలను ఓడించారు.

మదరాసులో ఫుట్‌బాల్ ప్రదర్శన ఆట

మద్రాసు, ఆగస్టు 11: మధురజట్లూ ఫుట్‌బాల్ సంఘం జట్టునకు మద్రాసు జట్టునకు నిన్న పాయింట్ కౌంటీ ఇక్కడ ఫుట్‌బాల్ ప్రదర్శన ఆట జరిగింది. ఇందులో మధుర జట్టు 2-1 గోలులతో గెలుపొందింది. ఈ ఆట ప్రేక్షకులకు మంచి ఉత్సాహం కలిగించింది.

ఇంటర్ యూనివర్సిటీ హాకీ

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ హాకీ టూర్నమెంటు 1952 జనవరి 15 నుండి 26వరకు బాంబే యాలో జరుగుతుంది.

మద్రాసురాష్ట్ర బాడ్మింటన్ లీగ్ పోటీలు

మద్రాసు, ఆగస్టు 10: మద్రాసు రాష్ట్ర బాడ్మింటన్ లీగ్ సెమీ పైనల్సు పోటీ 12వ తేదీ ఆదివారం ఉదయం 6 గం 30 ని లకు పెద్దపురి ఆంధ్ర మహాసభ ఆట స్థలంలో జరుగుతుంది. ఇందులో బ్రాడీస్ యూత్ మెండ్ క్లబ్బు సరస్వతి బాడ్మింటన్ క్లబ్బు ఆడుతవి. ఈ రెండింటిలో గెలుపొందిన జాబితా, మూస్టరు బాడ్మింటన్ క్లబ్బునకు 15వ తేదీన పైనలుఆట జరుగుతుంది.

థామస్‌కప్ బాడ్మింటన్

బొంబాయి, ఆగస్టు 8: థామస్‌కప్ బాడ్మింటన్ టూర్నమెంటులో ఆస్ట్రేలియాతో పోటీచేసే ఇండియా జట్టుకు మేనేజరుగా కాశ్మీర్ గోపాల్ నియుక్తుడైనాడు. ఇండియా జట్టులో సభ్యుడుగా ఎన్నుకొనబడిన గజపతి హిమ్మాద్రి పోటీనుండి ఉపసంహరించుకున్నారు. నేడిక్కడ సమావేశమైన అఖిల భారత బాడ్మింటన్ సంఘానికి చెందిన విదేశ పర్యటనల ఉపసంఘం హిమ్మాద్రి స్థానంలో మరొకరిని నియమించకుండా ఉండడానికికూడా నిశ్చయించినది.

రేడియో

ఆగస్టు 13 సోమవారం

విజయవాడ

ఉ: 7 తెలుగున వా: 7-15 మద్రాసు (వి) వరకు 7-30 మద్రాసు వరకు 8 ఆంగ్లమున వా.
మ: 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు శాస్త్రవిషయాలకు కట్టమంచి రామలింగారెడ్డి ప్రవచనం ఎస్. ఆర్. దండూర్. అందగానము 1 మద్రాసు (వి) వరకు 1-30 ఆంగ్లమునకూడా 1.40 హిందీలో వా: 1-50 తెలుగున వా: 2 మద్రాసు (వి) వరకు 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు ఆంగ్లమున. 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు పాదారణ జంతువులు కోతులు గద్యకర కాకి పర్యమ వ్యాయామ పాఠము.
సా: 5-30 ఛిదకం అవ్వయ్య. 6 ఆంగ్లమున వా: 6-10 ప్రాథమిక ప్రకటనలు వాతావరణము 6-20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6-30 గ్రామస్థుల కార్యక్రమం ప్రజాప్రాతిపదిక్య కట్టమం ప్రాథమికపాఠశాలా ప్రవచనం సవ్యకావ్య పఠనము రచన శ్రీ శ్రీ విశేషాలు ప్రకటనలు దరలు వాతావరణము 7 తెలుగున వా: 7.15 గ్రామస్థుల కార్యక్రమం కథానిక సంగీతకచేరి 7.45 శ్రీమోరాజ్యము సామాజిక నాటక ప్రవచనం బి. రాధాకృష్ణమూర్తి. 8 కందిపప్పురామారావు వీణ. 8-20 ఛిదకం అవ్వయ్య 8.40 కందిపప్పురామారావు వీణ 9 ఆంగ్లమున వా: 9-15 ఆంగ్లమున ప్రవచనం 9.30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ: 7 శాస్త్రీయగమ 7.30 పిలా రామమూర్తి 8 ఆంగ్లమున వా.
మ: 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 మహిళామండలి తమిళమున 1.30 ఆంగ్లమున వా: 1-40 హిందీలో వా: 1-50 తెలుగున వా: 2.10 (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు ఆంగ్లమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4-30 పాశ్చాత్య సంగీతం (రి).
సా: 5-30 మాయవరం బి. వరస్వతి 6 ఆంగ్లమున వా: 6-10 ప్రాథమిక ప్రకటనలు వాతావరణము 6-20 ఎం. పద్మావతిఅయ్యర్ 7 ఎన్. రామమూర్తి 7-30 ఆంగ్లమున ప్రశ్నోత్తరమలు కార్యక్రమం 7-50 విద్య (రి) 8 (బి) వరకు 8-30 టి. కె. రామస్వామి 9 ఆంగ్లమున వా: 9.15 (బి) వరకు 10.30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ: 7 తెలుగున వా: 7-15 ఎస్. జి. కిట్టప్ప (రి) 7-30 (ఎ) వరకు.
మ: 12 కార్మికుల కార్యక్రమం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు శాస్త్రవిషయకల కట్టమంచి రామలింగారెడ్డి ప్రవచనం ఎస్. ఆర్. దండూర్ అందగానము 1 గీత మాధుర్య (రి) 1-30 (ఎ) వరకు 1-40 వీణా సంగీతం ఎం. ఎస్. పరోజని పి. ఎస్. జయరామన్ శాక్సుమాని 1-50 తెలుగున వా: కార్మికుల కార్యక్రమం 2-15 (ఎ) వరకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు సాధారణ జంతువులు కోతులు గద్యకర కాకి పర్యమ వ్యాయామ పాఠము.
సా: 5-30 (ఎ) వరకు 6.20 పాయింగంగీతం (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం ప్రజాప్రాతిపదిక్య కట్టమం ప్రాథమిక పాఠశాలా ప్రవచనం సవ్యకావ్య పఠనము రచన శ్రీ శ్రీ విశేషాలు ప్రకటనలు దరలు వాతావరణము 7 తెలుగున వా: 7-15 గ్రామస్థుల కార్యక్రమం కథానిక రచన బి. వి. కామరాజు 7.30 ఆంధ్ర సమ్మేళనము 7-45 మలయాళమున ప్రవచనం 8 ఎ. ఆర్. సుందరం 8-30 (ఎ) వరకు 9-15 ఉత్కళ నాటక రచన బి. మహానందం 9-30 టి. కె రామచంద్రన్ వయొలిన్ 10 పిలిమాపాటలు (రి) 10-30ముగింపు.

హైదరాబాద్

ఉ: 7 తెలుగున వా: 7-15 తెలుగు హిందీలో వేద కార్యక్రమ సమీక్ష 7.20 మాంతి పద్మనాభరావు 7.50 తమిళ గ్యాపిపారీ 8 ఆంగ్లమున వా: 8-15 కిత్ రాజమణి 8-25 తమిళ్ గ్యాపిపారీ 8.45 కిత్ రాజమణి.
మ: 12.30 కిశోరాపంపాన్ (రి) 1 మహిళా సమాజం ప్రజాక్షేమ పనితనం కవరి ప్రవచనం శాస్త్రీయ సంగీతం మాంతి పి. రామ సౌందర్యపోషణ ప్రవచనం 1-30 ఆంగ్లమున వా: 1-40 గేయమాధుర్య (రి) 1.50 తెలుగున వా.
సా: 5.30 కన్నడమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా: 6-10 ప్రాథమిక ప్రకటనలు 6-20 కె. రాజలక్ష్మి 6-35 ఈ వారం చేయబడిన క్షేత్రం ఉత్తరాంధ్ర జనాలు 6-45 గ్రామసీమ గీతవాద్య పి. పీత ఎ. పాపిత్రి 7 తెలుగున వా: 7-15 గ్రామసీమ స్థలపురాణం కొండాపురం దూరకథనం రచన కె. వెంకటాచారి మన రాష్ట్రమం వ్యవసాయ సంపద ప్రవచనం టి. వి. రమణారావు విశేషాలు వాతావరణము 8-15 ఉర్దూలో ప్రవచనం 8-30 గీతాపఠ పి. పీత ఎ. పాపిత్రి 8.50 ఆంధ్ర సమ్మేళనము 9 ఆంగ్లమున వా: 9.15 హిందీలో వా: 9.30 ఆనకీపవండ్ (రి) 10-15 ముగింపు.

చిత్తూరుకుభక్తవత్సలం సంజీవరెడ్డి గార్లరాక

జిల్లాబోర్డువారి సన్మానం

చిత్తూరు, ఆగస్టు 9: మద్రాసు ప్రభుత్వ పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి గౌ॥ భక్తవత్సలం, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి గారలు ముద్రాసునుంచి యీ ఉదయం యిచటికి వచ్చారు. జిల్లాబోర్డు అధ్యక్షుడు చెంగల్రాయ నాయుడు, బోర్డు సభ్యులు, జిల్లా కలెక్టరు శ్రీ రామచంద్రకాడి. యస్. పి. అల్వారు నాయుడు తదితర ప్రభుత్వ ఉద్యోగులు సముచిత స్వాగతమిచ్చారు.

ఉదయం 10 గంటలకు జిల్లాబోర్డు భవనంలో బోర్డు తరపున అధ్యక్షుడు చెంగల్రాయ నాయుడుగారు యీ ఉభయులకు స్వాగతపత్రం సమర్పించి పుష్పమాలలు వేశారు. మంత్రి భక్తవత్సలంగారు స్వాగత ప్రశ్నానికి సమాధానమిస్తు ప్రభుత్వం జిల్లాలోని ప్రజల సౌభాగ్యానికి చేస్తున్న పనులను, యీ రోజుల్లో ప్రభుత్వం సాధించిన కార్యక్రమాలను సమీక్షించారు.

సంజీవరెడ్డిగారు స్వాగత పత్రమునకు సమాధానం చెబుతూ, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని హోదాలో తమ పక్ష ప్రభుత్వానికి ఉన్న సంబంధాలనుబట్టి, యీ జిల్లాబోర్డు అభివృద్ధికి ప్రభుత్వ సహాయం లభించేందుకు తోడ్పడితామని అన్నారు.

వ్యవసాయదార్లతో మంత్రిగారి చర్చ

ఈ సాయంత్రం 8 గంటలకు మంత్రి భక్తవత్సలంగారు కలెక్టరు మొదలైన ప్రభుత్వోద్యోగులతోనూ, జిల్లాలుంచి వచ్చిన రైతులతోనూ సంప్రదించి వ్యవసాయదార్లకుగల కొరతలను తీర్చడానికి సహాయం చేస్తామని చెప్పారు.

బళ్లారిజిల్లాలో రెవెన్యూ మంత్రి పర్యటన

అలూరు, ఆగస్టు 8: మద్రాసు రెవెన్యూమంత్రి గౌ॥ హెచ్. సీతారామరెడ్డిగారు మూడు రోజులుగా బళ్లారిజిల్లాలో పర్యటిస్తున్నారు. చింతకుంట హార్డగేరి, హాలహర్వి గ్రామముల పథలలో ఉపన్యసించి, ఇవటికివచ్చిన సందర్భములో స్థానిక పంచాయితీ బోర్డువారు సన్మాన పత్రాలు సమర్పించారు. బోర్డు అధ్యక్షులు, శ్రీ పిరప్ప రెడ్డిగారు సన్మానపత్రం చదివారు. తాలూకా కాంగ్రెస్, హిందీ విద్యాలయము వారుకూడా స్వాగతపత్రాలు సమర్పించారు. తర్వాత, కృతార్థులైన 40 మంది విద్యార్థులకు, మంత్రిగారు సర్టిఫికేట్లను బహూకరించారు. స్వాగత పత్రాలకు ప్రత్యుత్తరమిస్తూ తాలూకా ప్రజలు, నన్ను పొగడడం అదృష్ట మేనని, అట్టి అదృష్టమునకు కారకులు ప్రజలేనని చెప్పారు. తదుపరి మంత్రిగారు నేమకల్లు, చిప్పగిరి గ్రామములకు వెళ్లి పాయింటు ఇక్కడికి తిరిగి వచ్చి, హిందీ విద్యాలయం కార్యక్రమమును సమీక్షించారు.

ఆదోనికి మంత్రి గౌ॥ హెచ్. సీతారామరెడ్డిగారి రాక

ఆదోని ఆగస్టు 8: మద్రాసు రెవిన్యూమంత్రి గౌ॥ హెచ్. సీతారామరెడ్డిగారు నిన్న పాయింత్రం యిచ్చటికి వచ్చారు. రహదారి బంగళాయందు మంత్రిగారికి పురప్రముఖులు స్వాగతమిచ్చారు.

6-30 గంటలకు మునిసిపల్ హైస్కూలు భవనంలో సభజరిగింది. శ్రీ బి. హనుమాన్ శింగుగారు మంత్రిగారికి పూలమాలలు వేసిరి.

మంత్రిగారు తమ ప్రసంగంలో యిటీవల ఇచ్చట జరిగిన మతికలహాల విషయం ప్రస్తావిస్తూ ఉభయపక్షముల వారు శాంతియుతంగా ప్రవర్తించవలసిందని హెచ్చరించారు. ఉదయం రాయలసీమ మిలిట్రీసు దర్శించి అచ్చట తేనీటి విందుయందు పాల్గొని ఎరిగేర, మదిసేహళు, కాకాళం కోట్నీ గ్రామాలను పర్యటించుటకు తిను సిబ్బందితో వెళ్ళారు. (స్వ. వి.)

'తిండి కరువు తీర్చేది కాంగ్రెసు ఒక్కటే'

బళ్లారిలో బొంబాయి మంత్రి ఎం. పి. పాటిల్ వుద్ఘాటన

బళ్లారి, ఆగస్టు 10: ఆహార సమస్యల వంటి పెద్ద సమస్యలను కాంగ్రెసువంటి పెద్ద సంస్థ తప్ప మరియేయితర రాజకీయ సంస్థా సమర్థనీయంగా పరిష్కరించలేదనే ఆశాభావాన్ని బొంబాయి ప్రభుత్వ వ్యవసాయశాఖా మంత్రి ఎం. పి. పాటిల్ గారు నిన్న నిక్కడ జరిగిన ఒక బహిరంగసభలో వెల్లడించారు. కాంగ్రెసు ఎన్నికల ప్రచారాన్ని ఆరంభిస్తూ పాటిల్ గారు, స్వాతంత్ర్యం సంపాదించిన 4 ఏండ్లలో భారత దేశం అనుసరించినంతటి కార్యక్రమాన్ని ప్రపంచ దేశాలలో మరేదీ అనుసరించలేదని, 600 లకు పైగావున్న సంస్థానాలను విలీనం చేయటమనేది కాంగ్రెసు చేసిన పాటిలోకల్లా ఘనమైందని చెప్పారు. ప్రతిఒక్కరూ తమ తమ విధులను సరిగా నిర్వర్తించివుంటే తిండిబట్టల విషయంలో సమస్యలనేవే లేకపోయేవని, అటువంటిది యిప్పుడు యిది పెద్దసమస్యలుగా పరిణమించాయంటే అందుకు బాధ్యులు ప్రజలేనని అన్నారు. ఆ కారణంచేత యీ సమస్యల విషయంలో ప్రజలు ప్రభుత్వాన్ని తిప్పి పట్టరాదని విమర్శచేశారు.

వ్యతిరేకపక్షాలు పుట్టుకురావటం పంతో సించవలసిందే అయినా, యీ పక్షాలకు నిర్దిష్టమైన రాజకీయ లక్ష్యాలనేవి లేకపోతే అని సరిగా పని చేయలేవని హెచ్చరించారు.

హాలోపేట

పాటిల్ గారు మంత్రి క్షేత్రం, తుంగభద్రా ప్రాజెక్టులను సందర్శించ తా 7 న యిక్కడకు వచ్చారు. పురపాలక సంఘంవారు మంత్రిగారికి స్వాగత పత్రం సమర్పించారు. కర్ణాటక ప్రాంతీయ కాంగ్రెసు అధ్యక్షుడు గుడ్లెప్ప, పూర్వ అధ్యక్షుడు హుక్కేరి రామారావు గార్లు కాంగ్రెసు ప్రభుత్వాలు యీ జిల్లాలోనుండ్లలో పాటించిన కార్యక్రమాలను వివరించారు. ఎన్నికలలో కాంగ్రెసుకే బలపరచవలసిందిగా ప్రజలను కోరారు. (స్వ. వి.)

సర్వారావుపేటకు మంత్రి చంద్రమౌళి గారిరాక

సర్వారావుపేట, ఆగస్టు 7: స్థానిక పరిపాలనశాఖమంత్రి కల్లూరి చంద్రమౌళిగారు పల్నాడు తాలూకా పర్యటన ముగించుకొని నిన్న సాయంకాలం యిక్కడకు వచ్చారు. ఎం. ఎల్. ఎ. కాసు బ్రహ్మానందరెడ్డిగారి యింట పానీయాలు సేవించి కారులో చిలకలూరి పేటకు బయల్దేరారు. తిరివెంట ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు తదితర కాంగ్రెసు ప్రముఖులు పర్యటిస్తున్నారు.

జీప్ కాంట్రాక్టు వ్యవహారం

పార్లమెంటుకు దేశముఖ్ నివేదిక

న్యూఢిల్లీ, ఆగస్టు 9: 1950 లో రక్షణశాఖ కింద అయిన వ్యయాన్ని గురించిన ఆడిట్ రిపోర్టును ఆర్థికశాఖా మంత్రి చింతామణి దేశ్‌ముఖ్ గారు పార్లమెంటుకు ఈ వేళ నివేదించారు. రక్షణశాఖకు జీప్ కార్లు సప్లయి చేసేందుకు బ్రిటన్‌లోని భారతీయ హైకమీషనర్ 1948 లో కొన్ని బ్రిటిష్ కంపెనీలకు కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. యీ కంపెనీలకున్న తాహతు ఏమిటో కక్షిసామర్థ్యాలు ఏమిటో విచారించకుండా వేటికీ కాంట్రాక్టు ఇచ్చినట్లు కనిపిస్తుందనీ, యీ వ్యవహారం ఏ మాత్రమూ వ్యాపార పరిధిలో జరగలేదనీ, ప్రభుత్వాన్ని ఇందువల్ల చిక్కులో అవకతవకగా పడడంగా పెట్టించడమే అయిందనీ ఆడిటర్లు అనివేదికలో వ్రాశారు. ఈ జీప్ కాంట్రాక్టు వ్యవహారంగురించి కిందటి బడ్జెటు సమావేశంలో పార్లమెంటులో జరిగిన రభస పాఠకులకు జ్ఞాపకం వుండవచ్చు.

ప్రభుత్వం ఉప్పువర్తకం చేసే ఉద్దేశ్యానికి స్వస్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ప్రభుత్వం ఉప్పు వర్తకంచేసే ఉద్దేశాన్ని భారత ప్రభుత్వంవారు విడనాడారు. ప్రభుత్వంవారు ఉప్పువర్తకంచెయదలుచాశారనే విషయమునుగూర్చి భారతప్రభుత్వంవారు రాష్ట్రీయ ప్రభుత్వాల అభిప్రాయం కనుక్కొన్నారు. ఈ మూడవ పక్షం రాష్ట్రీయ ప్రభుత్వాలు ప్రతిఘటించడంవల్ల భారత ప్రభుత్వంవారు దానిని విడనాడారు.

ప్రభుత్వంవారు ఉప్పు వ్యాపారం చేసే పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికి అది ప్రయోజనం ఉత్పత్తిదార్లకు, వర్తకులకు అడ్డుపడ్డవుండేదికాదు.

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు ఎన్నికలు

పోటీలేని అభ్యర్థులు

తెనాలి, ఆగస్టు 8: ఈ క్రిందివారు ఆయా నియోజక వర్గాలలో పోటీ లేకుండా ఎన్నుకోబడినట్లు ఎన్నికోద్యోగి శ్రీ ఆలపాటి వెంకటరామయ్య గారు తెలియ జేస్తున్నారు.

తిరువూరు తాలూకా: (జిల్లా కాంగ్రెసుకు) తునికిపాడు చిరుమామిళ్ల సూర్యయ్య, గంపగూడెం సంతపూరి నారాయణరావు. రెడ్డిగూడెం ఆరవల్లి పార్థసారథి స్వామి, చినుబండ మాచర్ల గోపాలంగారలు.

నందిగామ తాలూకా: (జిల్లా కాంగ్రెసుకు) మూగపరం షేక్ జాన్ సమన్మద్దు, మున్నలూరుదాచులూరు రామయ్య, గొరవరం కృపాల బుచ్చి రామయ్యశ్రేష్ఠి, ముసగాల వంగవీటి అప్పయ్య, పెనగంచిప్రోలు పద్మనాభం సత్యనారాయణ, లింగగిరి కట్టోమూరి రామారావుగారు.

(నూజివీడు తాలూకా నుండి పోటీ లేకుండా ఎన్నికయినవారి పేర్లు 10 వ తేదీన పత్రికలో ప్రకటించాము-సం)

గన్నవరం తాలూకా: (జిల్లా కాంగ్రెసుకు) చోరగుడి పాటిబండ్ల రామకృష్ణారావు, కపిలేశ్వరపురం కొల్లిపర వెంకటేశ్వరరావు, పిరంకిలంకా తాతినేని వెంకట సుబ్బయ్య (దొర), తేలప్రోలు తియ్యగూరు పున్నారెడ్డి, పుసుదూరు, దేవినేని రామకోటయ్య పుయ్యారు కంతేటి వెంకట చలపతిరావుగార్లు.

విజయవాడ పట్టణం: (జిల్లా కాంగ్రెసుకు) 1 వ నియోజక వర్గం మరుపల్లి చిట్టి 2 వ నియోజక వర్గం పోతిన గణపతిరావు పాత్రుడు 3 వ నియోజక వర్గం కోయలమూడి వెంకటసుబ్బయ్య, 4 వ నియోజక వర్గం బమ్మ వెంకటేశ్వర్లు 5 వ నియోజక వర్గం ఇనటూరి కోటేశ్వరరావు 6 వ నియోజక వర్గం నీరుకొండరాజు సుబ్బారావు పంతులు గారలు.

శ్రీకాకుళం జిల్లా

పోటీలేకుండ 127 మంది అభ్యర్థుల ఎన్నిక

శ్రీకాకుళం, ఆగస్టు 8: ఈ జిల్లా కాంగ్రెస్ సభ్యుల స్థానములు167॥ 127 స్థానములకు పోటీలేకుండగనే సభ్యులు ఎన్నుకోబడిరి. మిగత 40 స్థానములలో పార్వతీపురం తాలూకాలో 8 స్థానములకు మాత్రము జామినేమనులు దాఖలు కాలేదు. మిగిలిన 32 స్థానములకు వివిధ తాలూకాలలో 12వ తేదీని ఎన్నికలు జరుగును.

పాలకొండ 20 స్థానములకు ఎన్నికలు నిలిచి పోయినది.

పోలేపేట 8 స్థానములకు; పాతపట్నం 12 స్థానములకు; భద్రపురం. 3 స్థానములకు; పర్లాకిమిడి 3 స్థానములకు; బరంపురం 5 స్థానములకు గుణపురం 7 స్థానములకు పోటీయే లేనందువల్ల యీ 6 తాలూకాలలో నిర్వయింపబడ్డ పూర్తి స్థానములకు అభ్యర్థులు పోటీలు లేకుండగనే ఎన్నికైనారు.

పోటీ లేకుండా ఎన్నికైన జిల్లా కాంగ్రెసు సభ్యులు

శ్రీకాకుళం తాలూకాను మెట్టజగన్నాధాచార్యులు, పవల జగన్నాయుడు, యల్లాపంతుల వెంకటరమణ మూర్తి, సువ్వాడ నర్సింహప్పారావు, సింతు సూరయ్య, చల్లా రాములు, పద్దిలక్ష్మీనారాయణ, ఆడిక్కి వెంకటకృష్ణ మానుమంతరావు, త్రిపురాన మాధవరావు, తిమ్మసేని చిరంజీవరావు, త్రిపురాన రంగనాధరావు, పుల్లెల వెంకటరమణయ్య, పరాంకుశం బలరామదాసుగార్లు.

నర్సన్నపేటతాలూకా: పొట్నూరు స్వామిబాబు, కన్నేపల్లి సూర్యం జేయశర్మ, ఊర్జ కైరాగి, గురుబిల్లి అప్పారావు, పవల నారాయణ, పోలాకి సూర్యనారాయణ, రఘుపాత్రుని లక్ష్మణమూర్తి, బచ్చు శ్రీరామలనాయుడు, తిర్రప్పయ్యగార్లు.

టెక్కలి తాలూకా: పోతినపల్లి నీలయ్య, జక్కులపూడి చిన్నవెంకటరంగారావు, ప్రభా రామకృష్ణమూర్తి కన్నేపల్లి అప్పారావు, కొమన్న పాత్రో, మంత్రాల జగన్నాధం, పిన్నాపవరయ్య, టంకాల వెంకటరాజు, కొర్ల వెంకటరావు చౌదరి, కొక్కం లక్ష్మీనర్సింహం, మలిపెద్ది కృష్ణమూర్తి, కొత్త రామమూర్తి, రత్నాల రామచంద్రరావు, పుక్కిళ్ల తాతియ్యగార్లు.

పోలేపేట తాలూకా: కలిదాళం కృష్ణమూర్తి సాపా వీరభద్రరావు, గోడా నర్సింహంపంతులు, దుర్గుమంతి, దాసన్న పట్నాయకు, కొత్తపల్లి నర్సయ్య, వడ్డి విశ్వనాధరావు, కొరకల సూర్యనారాయణ, శిష్టు పోలినాయుడు గార్లు.

పార్వతీపురం తాలూకా - బంటుపల్లి సుంపస్వామి, విజ్జపు భాస్కరరావు, బుగతి జగన్నాధం, మంతెన సత్యనారాయణ, దారపురెడ్డి బలరామస్వామినాయుడు, పోతుల సున్నయ్య, బొండి రామమూర్తి, నీరసతివిటి నాయుడు, పల్ల సూర్యనారాయణ, సుంప స్వామినాయక్, జామి గురునాధంగార్లు.

పర్లాకిమిడి తాలూకా:- మల్లారెడ్డి సింహాద్రి, కొలమూరు కామేశ్వరరావు, ఎర్రకోట కృష్ణమూర్తిగార్లు.

గుమ్మిపురం తాలూకా:- కొల్లూరు కృష్ణమూర్తి, మజ్జి పురుషోత్తం, నాయుడు నర్సయ్య, బొద్దాన ముసలి చెవారా, అతుకూరి జగ్గారావు, తింగుడు సవరయ్య, మండవల్లి లక్ష్మణమూర్తిగార్లు.

పాతిపట్నం తాలూకా-అంధవరపు లక్ష్మణమూర్తి, హిల్లంకెట్టి సాంబమూర్తి, అంధవరపు కృష్ణారావు, టంకాల సత్యనారాయణ, గొర్లి నీలమణి, ప్రభా యజ్ఞేశ్వర శాస్త్రి, తొత్తిడి రంగనాయకులు, గరిమెళ్ళ వెంకటరమణమూర్తి, తూలుగు తిమ్మన్న, జగాతి రఘురామ చౌదరి, మల్లారెడ్డి సత్యనారాయణ దొరగార్లు.

ఇచ్ఛాపురం తాలూకా: చెందాళం వెంకట జగన్నాధరావు, కాలక జగ్గారావు, అప్పడు పాపుచెన్నారు అప్పరాజు, తిక్కల రామస్వామిగార్లు.

ఛత్రపురం తాలూకా: పాకిపాటి నారాయణరావు మెసలి కంటి సుందరరావు, అప్పికట్ల సూర్యనారాయణగార్లు.

బరంపురం తాలూకా: బాళిరామకృష్ణారావు, మూరూరి వెంకటరమణారావు, పరదాభావనారాయణ, గాదె నారాయణమూర్తి బోడపాటి సత్యనారాయణగార్లు.

బొబ్బిలి తాలూకా: చెపర సూర్యనారాయణ, కోరాడ అప్పలనాయుడు పాలూరు పాపారావు, తిట్టెకోట సత్యనారాయణ, జొంగు చిన్నికృష్ణనాయుడు, కోటకింపిన వెంకటరావు, ముదునూరు జగన్నాధరావు, ఆకోతుల అప్పలస్వామి, కొల్లి వెంకటనాయుడు, కుండా వెంకటప్పయ్య, పోలాస్వామినాయుడు, మువ్వా స్వామినాయుడు, రుత్తల వెంకటనాయుడు, కోరాడ నర్సన్న మూర్తునారాయణ గొర్లమ పలినాయుడు పూడి అప్పలస్వామి ముద్దంశెట్టి జగన్నాధయ్య, వంగపండు వెంకటప్ప నాయుడు, మరదా కృష్ణనాయుడు, చిన్నప్పనాయుడు, జమ్ముల గణేశనాయుడుగార్లు. చీపురుపల్లి తాలూకా పప్పల కృష్ణమూర్తి బాంద్రంగి చిట్టికన్నారావు, వెంకా అప్పలస్వామి, సూరాధిద్రయ్యలో